# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 336 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | శుక్రవారం | 24-1-2025 | వెల : .రూ. 5.00





## బీఆర్ఎస్ పార్టీకి హైకోర్టులో ఊరట

- రైతు మహా ధర్నాకు అనుమతి

హైదరాబాద్,జనవరి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
తెలంగాణలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల వేళ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ.. బీఆర్ఎస్ పార్టీ భారీ రైతు మహా ధర్నా నిర్వహించేందుకు సిద్ధం కాగా.. పోలీసులు షాక్ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈనెల 21వ తేదీన నల్గొండ జిల్లా కేంద్రంలో ఈ రైతు మహా ధర్నాను

-మిగతా 3 లో



## ఢిల్లీని డంపింగ్ యార్డులా మార్చిన ఆప్

- అక్రమ వలసదారులకు హారతి పట్టిన కేజ్రీవాల్
- ఎన్నికల ప్రచారంలో యూపి సిఎం యోగి విమర్శలు

న్యూఢిల్లీ,
దేశ రాజధాని దిల్లీని ఆప్ ప్రభుత్వం డంపింగ్ యార్డ్‌లా మార్చేసిందని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆరోపించారు. విదేశాల నుంచి అక్రమ వలసలను అడ్డుకోవడంలో విఫలమైందని విమర్శించారు.

-మిగతా 3 లో



## తెలంగాణలో పెరిగిన రాత్రి చలి


-తెల్లవారు జామున మంచుదుప్పటి
-ఉత్తర తెలంగాణలో మరి కొన్నిరోజులు ఇదే పరిస్థితి

హైదరాబాద్,
తెలంగాణలో చలి పంజా విసురుతోంది. ముఖ్యంగా రాత్రి కాగేనే చలి పెరగడంతో పాటు.. తెల్లవారుజామున భారీగా మంచు పడుతోంది. రాత్రి వేళ.. చలి చంపేస్తోంది. అయితే తెలంగాణ వాసులకు చలి గాలుల నుంచి ఇప్పడప్పడే ఉపశమనం

-మిగతా 3 లో



## తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ



రూ.1.78 లక్షల కోట్ల మేర పెట్టుబడులకు ఒప్పందాలు

- ఈ ప్రాజెక్టుల వల్ల సుమారు 49,550 మందికి ఉద్యోగాలు
- బాగా పనిచేసిన తెలంగాణ రైజింగ్ నినాదం
- హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌తో మరింత ఆకర్షణ
- పెట్టుబడుల్లో రికార్డు నమోదు చేసిన రేవంత్ బృందం

హైదరాబాద్,
ప్రపంచ ఆర్థిక సదస్సు దావోస్ వేదికగా తెలంగాణ రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ పెట్టుబడుల రికార్డు నమోదు చేసింది. 16 ప్రముఖ కంపెనీలు సుమారు రూ.1.78 లక్షల కోట్ల మేర పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందాలు చేసుకున్నాయి. ఈ ప్రాజెక్టుల వల్ల సుమారు 49,550 మందికి ఉద్యోగాలు వస్తాయని

-మిగతా 3 లో


## ప్రయాగ్‌రాజ్‌కు పోటెత్తుతున్న భక్తజనం

- 29వ తేదీన ఒక్కరోజే 10 కోట్ల మంది రానున్న భక్తులు
- మౌనీ అమవాస్య సందర్భంగా ప్రత్యేకంగా 150 రైళ్లు

లక్నో,జనవరి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ప్రస్తుతం ఉత్తర్‌ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా అంగరంగ వైభవంగా జరుగుతోంది. 144 ఏళ్లకు ఒకసారి వచ్చే ఈ మహా కుంభమేళా.. ఈనెల 13వ తేదీన ప్రారంభం అయింది. మహా శివరాత్రి

-మిగతా 3 లో





## ట్రంప్ ఆర్డర్‌తో గందరగోళం

-ఫిబ్రవరి 20కి ముందే పిల్లను కనాలన్న ఆత్రుత
-సిజేరియన్ల కోసం ఆస్పత్రులకు గర్భిణుల క్యూ

వాషింగ్టన్,
రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్‌తో విదేశీయులు ఆందోళన చెందుతున్నారు. అమెరికా

-మిగతా 3 లో



## హామీల అమలులో వెనక్కి తగ్గేది లేదు

26 నుంచి నాలుగు పథకాలు అమలు చేసి తీరుతాం
మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టీకరణ

సూర్యాపేట,జనవరి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
: జనవరి 26 గణతంత్ర దినోత్సవం నుంచి రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ప్రారంభించి తీరుతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

-మిగతా 3 లో

## ఇదేనా రేవంత్ ఇన్నోవేటివ్ ఆలోచన

- హైదరాబాద్ ఆధారిత కంపెనీలతో దావోస్‌లో ఒప్పందాలా.?
- పాలన అంటే ఇదేనా?
- నిజంగా సర్కస్‌లా ఉంది
- ట్విటర్ వేదికగా సీఎంపై కేటీఆర్ సెటైర్లు



హైదరాబాద్,జనవరి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం దావోస్‌లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. దావోస్ వేదికగా జరుగుతున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరంలో పలు కంపెనీలతో చర్చలు, ఒప్పందాలు చేసుకుంటున్నారు. ఇప్పటికే మేఘా, స్కైరూట్ ఏరోస్పేస్, కంట్రోల్‌ఎస్ వంటి పలు కంపెనీలతో వేల కోట్ల ఒప్పందాలు జరిగాయి. అయితే ఈ పెట్టుబడుల ఒప్పందాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. రేవంత్ సర్కార్‌పై సెటైర్లు వేశారు. హైదరాబాద్ ఆధారిత కంపెనీలను దావోస్ తీసుకెళ్లి ఒప్పందాలు చేసుకోవటమేంటని అన్నారు.

-మిగతా 3 లో

# తెలంగాణకు పెట్టుబడుల వెల్లువ

(మొదటి తరువాయి)


ప్రభుత్వం తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు, ఆశాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ తదితరులు దావోస్ పర్యటనలో పాల్గొన్నారు. దాదాపు నాలుగురోజుల పర్యటనలో సిఎం రేవంత్ బృందం బిజీగా గడిపింది. అనేక కంపెనీలతో చర్చలు జరిపి పెట్టుబడులను ఆకర్శించింది. తెలంగాణ రైజింగ్ నినాదాం బాగా కలసివచ్చింది. అలాగే హైదరాబాద్‌కు ఉన్న బ్రాండ్ ఇమేజ్ కూడా పనికి వచ్చింది. దీంతో పలు కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి చూపాయి. ప్రధానంగా 6 ప్రముఖ సంస్థలతో ఒప్పందాలు జరిగాయి. సన్ పెట్రో కెమికల్స్ సంస్థ భారీ పంప్డ్ స్టోరేజీ జల విద్యుత్తు, సోలార్ విద్యుత్తు ప్రాజెక్టుల ఏర్పాటుకు ముందుకు వచ్చింది. నాగర్ కర్నూలు, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో ప్లాంట్లు. 3400 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ హైడ్రో విద్యుత్తు ఏర్పాటు చేయనుంది. . 5440 మెగావాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంట్ల ఏర్పాటు. రూ. 45,500 కోట్ల పెట్టుబడులు.. 7వేల ఉద్యోగాల కల్పనకు అవకాశం ఏర్పడింది. అమెజాన్ వెబ్ సర్వీసెస్ ద్వారా ఏఐ, క్లౌడ్ సర్వీసెస్ డేటా సెంటర్లలో భారీ పెట్టుబడులు రానున్నాయి. రూ.60,000 కోట్ల భారీ పెట్టుబడికి అమెజాన్ ముందుకు రావడం విశేషం. ఇకపోతే కంట్రోల్ ఎస్ తెలంగాణలో అత్యాధునిక ఏఐ డేటాసెంటర్ క్లస్టర్ ఏర్పాటుచేయనుంది. 400 మెగా వాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. రూ. 10,000 కోట్ల పెట్టుబడితో 3,600 మందికి ఉపాధి దక్కనుంది. జేఎస్ డబ్ల్యూ సంస్థ రాష్ట్రంలో మానవ రహిత ఏరియల్ సిస్టమ్స్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయనుంది. రక్షణ రంగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు తెలంగాణ అభివృద్ధిలో ఈ ప్రాజెక్టు క్రియాశీలంగా మారనుంది. రూ.800 కోట్ల పెట్టుబడులు, 200 ఉద్యోగాలు దక్కనున్నాయి. స్కైరూట్ ఏరో స్పేస్ సంస్థ కూడా తెలంగాణలో ఇంటిగ్రేటెడ్ ప్రైవేట్ రాకెట్ తయారీ, ఇంటిగ్రేషన్ టెస్టింగ్ యూనిట్ ఏర్పాటు కోసం రూ.500 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. ఇకపోతే మేఘా ఇంజినీరింగ్ మూడు కీలక ఒప్పందాలు చేసుకుంది: రాష్ట్రంలో 2160 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ఇంధన ఉత్పత్తి ప్రాజెక్ట్. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్ ప్రాజెక్టు. అనంతగిరిలో వరల్డ్ క్లాస్ లగ్జరీ వెల్‌నెస్ రిసార్ట్ ఏర్పాటు చేయనుంది. రూ.15000 కోట్ల పెట్టుబడులతో , 5,250 మందికి ఉపాధి రానుంది. హెచ్‌సీఎల్ టెక్ సెంటర్ హైటెక్ సిటీలో 3.20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో హెచ్‌సీఎల్ కొత్త క్యాంపస్ ఏర్పాటు చేయనుంది. దీంతో. 5వేల మందికి ఉపాధి కలుగనుంది. హైదరాబాద్‌లో విప్రో కంపెనీ విస్తరణ చేపట్టనుంది.. గోపన్‌పల్లి క్యాంపస్‌లో కొత్త ఐటీ సెంటర్ ద్వారా 5వేల మందికి ఉద్యోగాలు రానున్నాయి. హైదరాబాద్‌లో ఇన్ఫోసిస్ క్యాంపస్ విస్తరణకు అంగీకరించింది. పోచారంలో ఐటీ క్యాంపస్‌లో కొత్త సెంటర్ ద్వారా రూ.750 కోట్ల పెట్టుబడులు.. 17,000 ఉద్యోగాలు దక్కనున్నాయి. ఇకపోతే యూనిలివర్ కంపెనీ కామారెడ్డి జిల్లాలో పామాయిల్ ఫ్యాక్టరీ, రిఫైనింగ్ యూనిట్ ఏర్పాటు చేయనుంది. రాష్ట్రంలో బాటిల్ క్యాప్‌లను ఉత్పత్తి చేసే కొత్త తయారీ యూనిట్ ఏర్పాటుతో దాదాపు వెయ్యి మందికి ఉద్యోగాలు దక్కనున్నాయి. టిల్మాన్ గ్లోబల్ హోల్డింగ్స్ హైదరాబాద్‌లో అత్యాధునిక డేటా సెంటర్ ఎర్పాటుకు అంగీకరించింది. . 300 మెగావాట్ల సామర్థ్యంతో ఈ డేటా సెంటర్ ఏర్పాటుకు. రూ.15,000 కోట్ల పెట్టుబడులు పెటటనుంది. అమెరికాకు చెందిన కంపెనీ ఉర్సా క్లస్టర్స్ అత్యాధునిక అర్టిఫిషియల్ డేటా సెంటర్ హబ్‌ను స్థాపించనుంది. రూ. 5000 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. ప్రపంచ అగ్రగామి సంస్థ బ్లాక్‌స్టోన్ హైదరాబాద్‌లో 150 మెగావాట్ల డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం 4,500 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. అక్షత్ గ్రీన్ టెక్ (మైత్రా ఎనర్జీ (గ్రూప్ కంపెనీ) అత్యాధునిక సోలార్ సెల్స్, మాడ్యూల్స్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం రూ.7,000 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. ఆరోగ్య సంరక్షణలో ప్రపంచంలో పేరొందిన ఎక్లాట్ హెల్త్ సొల్యూషన్స్ కంపెనీ దాదాపు 800 మంది ఉద్యోగులు పనిచేసేందుకు వీలుగా హైదరాబాద్‌లో నూతన కార్యాలయం ఏర్పాటుకు ముందుకు వచ్చింది. సంగారెడ్డిలో ప్రస్తుతమున్న సుహానా ప్లాంట్ పక్కనే కొత్తగా ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటు చేయనుంది. మొత్తంగా అనేక ఒప్పందాలు, పెట్టుబడులతో తెలంగాణ దావో వేదికగా మంచి స్పందనను సంపాదించింది. రేవంత్ రెడ్డి ప్రయత్నాలు ఫలించాయనే చెప్పాలి.

# ప్రయాగ్‌రాజ్‌కు పోటెత్తుతున్న భక్తజనం

(మొదటి తరువాయి)

సందర్భంగా వచ్చే నెల 26వ తేదీతో ముగియనుంది. ఇప్పటికే కోట్లాది మంది భక్తులు గంగా, యమునా, సరస్వతి నదుల త్రివేణి సంగమం వద్ద పుణ్య స్నానాలు ఆచరించారు. అయితే ఈ 45 రోజుల మహా కుంభమేళాలో భాగంగా ఈనెల 29వ తేదీన ప్రత్యేక రోజు అని చెబుతున్నారు. మౌనీ అమావాస్య సందర్భంగా మహా కుంభమేళాకు 10 కోట్ల మంది భక్తులు రానున్నట్లు యూపీ ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తోంది. ఇందుకోసం కోట్లాది మంది భక్తులు రానున్న నేపథ్యంలో అన్ని చర్యలు చేపట్టాలని.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇక మౌనీ అమావాస్య సందర్భంగా మహా కుంభమేళాకు వచ్చే భక్తుల కోసం 150 ప్రత్యేక రైళ్లు నడిపేందుకు ప్రయాగ్‌రాజ్ రైల్వే డివిజన్ ప్రణాళికలు సిద్ధం చేసింది. ప్రయాగ్‌రాజ్‌లోని 9 స్టేషన్ల నుంచి అన్ని మార్గాల్లో ఈ స్పెషల్ రైళ్లు నడుస్తాయని అధికారులు బుధవారం వెల్లడించారు. ప్రయాణికుల సౌలభ్యం కోసం కలర్ కోడ్‌తో రైల్వే టికెట్లు, వసతి ఏర్పాట్లను కూడా సిద్ధం చేయనున్నట్లు వివరించారు.మౌనీ అమావాస్య సందర్భంగా ఇప్పటికే నడుస్తున్న రైళ్లతోపాటు అదనంగా 150 ప్రత్యేక రైళ్లను ఒకేరోజు నడపడం అసాధారణ విషయమని ప్రయాగ్‌రాజ్ రైల్వే డివిజన్ పీఆర్వో అమిత్ మాలవీయ వెల్లడించారు. మౌనీ అమావాస్య నాడు 10 కోట్లమందికి పైగా భక్తులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేయవచ్చని కుంభమేళా నిర్వాహకులు పేర్కొంటున్నారు. మరోవైపు.. యూపీ కేబినెట్ బుధవారం సమావేశం అయింది. ప్రయాగ్‌రాజ్‌లోని కుంభమేళా జరుగుతున్న ప్రాంతంలోనే సీఎం యోగి ఆదిత్యనాథ్ ఆధ్వర్యంలో మంత్రులు సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ కేబినెట్ భేటీ ముగిసిన తర్వాత మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు సీఎం మీడియాకు వెల్లడించారు. అనంతరం మంత్రివర్గ సహచరులతో కలిసి యోగి ఆదిత్యనాథ్ త్రివేణి సంగమంలో పుణ్యస్నానం చేశారు. మరోవైపు.. ఇప్పటిదాకా రికార్డు స్థాయిలో 9.25 కోట్ల మంది త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు చేసినట్లు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తెలిపారు.

## ఢిల్లీని డంపింగ్ యార్డులా మార్చిన ఆప్



(మొదటి తరువాయి)

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో దిల్లీలో భాజపా ఏర్పాటు చేసిన ప్రచార ర్యాలీలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'బంగ్లాదేశీయులు, రోహింగ్యాలు అక్రమంగా దేశంలోకి ప్రవేశిస్తున్నారు. వారికి అన్ని రకాల సౌకర్యాలను ఆప్ ప్రభుత్వం కల్పిస్తోంది. దిల్లీని డంపింగ్ యార్డ్‌లా చేసింది. యమునా నదిని మురికి కాలువగా మార్చింది. కుంభమేళా సందర్భంగా మంత్రులతో కలిసి ఇటీవల ప్రయాగ్‌రాజ్‌లో పుణ్యస్నానం ఆచరించా. ఇక్కడున్న యమునా నదిలో కేజీవ్రాల్ మునగగలరా..? దీనికి ఆయన నైతికంగా సమాధానం చెప్పాలి' అని సీఎం యోగి డిమాండ్ చేశారు. 'నొయిడా- గాజియాబాద్ రోడ్లకు దిల్లీలోని అధ్వాన రహదారులకు చాలా తేడా ఉంది. దిల్లీలో మురుగు పొంగి పొర్లిపోతోంది. నీటి సమస్య కొరత దిల్లీ ప్రజలను వేధిస్తోంది. 24 గంటల విద్యుత్ సరఫరా చేయలేకపోతోంది. అంతేకాకుండా ప్రజల నుంచి మూడు రెట్లు ఛార్జీలు వసూలు చేస్తోంది. సోషల్ మీడియా, మీడియా సమావేశాల ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టిస్తోంది. అబద్ధాలు చెప్పడమే ఆప్ నేతలకు పని' అంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు. కాగా.. దిల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం సమీపిస్తోంది. ఫిబ్రవరి 5న పోలింగ్ జరగనుండగా.. 8న ఫలితాలు వెలువడనున్నాయి. దేశ రాజధానిలో హ్యాట్రిక్ విజయం కోసం ఆప్ శాయశక్తుల ప్రయత్నిస్తోంది. మరోవైపు.. కాంగ్రెస్, భాజపా అధికారం కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయి.

# హామీల అమలులో వెనక్కి తగ్గేది లేదు



(మొదటి తరువాయి)

ఇచ్చిన హామీని నిలబెటుటకోవడంలో వెనక్కి తగ్గమని అన్నారు. బిఆర్ఎస్ లాగా మాయమాటలు తమకు రావని కూడా అన్నారు. గురువారం కోదాడ వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖ్య అథితిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. రేషన్ కార్డుల జాబితాలో పేర్లు రానీ వారు ఆందోళన చెందొద్దని.. రేషన్ కార్డు జారీ నిరంతర పక్రియ క్లారిటీ ఇచ్చారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందుతోందని హామీ ఇచ్చారు. జనవరి 26 నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు నాలుగు పథకాలను అమలు చేసి తీరుతామని.. ఇందులో ఎలాంటి సందేహం అక్కర్లేదన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి ఒక్క రేషన్ కార్డు ఇవ్వని బీఆర్ఎస్ దద్దమ్మలు ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్ని ÷ర్ అయ్యారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరుపై ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ప్రతి పక్షాల మాటలు నమ్మి గందరగోళానికి గురి కావొద్దని ప్రజలకు సూచించారు. ప్రజా సంక్షేమం కోసం నేను, నా సతీమణి పద్మావతి నిరంతరం పని చేస్తామని పేర్కొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి హైకోర్టులో ఊరట

(మొదటి తరువాయి)

నిర్వహించాలని.. ముందుగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సిద్ధం కాగా.. అందుకు పోలీసులు అనుమతి నిరాకరించారు. దీంతో బీఆర్ఎస్ వర్గాలు తెలంగాణ హైకోర్టుకు ఎక్కారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. ఈనెల 28వ తేదీన రైతు మహా ధర్నా నిర్వహించుకునేందుకు బీఆర్ఎస్‌కు అనుమతులు ఇచ్చింది. దీంతో బీఆర్ఎస్ పార్టీ వర్గాలు సంతోషంలో ఉన్నాయి. ఈనెల 28వ తేదీన నల్గొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సెంటర్‌లో రైతు ధర్నా నిర్వహించుకునేందుకు బీఆర్ఎస్ పార్టీకి హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు రైతు మహా ధర్నా నిర్వహించుకోవచ్చని హైకోర్టు తేల్చి చెప్పింది. ఇక బీఆర్ఎస్ పార్టీ నిర్వహించే ఈ రైతు మహా ధర్నాకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌తోపాటు మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఇతర నాయకులు హాజరు కానున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా.. కాంగ్రెస్ పార్టీ.. రాష్ట్రంలోని రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తోంది. ఈ నేపథ్యంలోనే మొదట.. ఈనెల 21వ తేదీన ఈ రైతు మహాధర్నా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినా.. అందుకు పోలీసులు అనుమతించలేదు. అయితే జిల్లాల్లో ప్రస్తుతం గ్రామ సభలు, సంక్రాంతి రద్దీ కారణంగా బందోబస్తు ఇవ్వలేమంటూ నల్గొండ జిల్లా పోలీసులు ఈ రైతు మహా ధర్నాకు అనుమతి నిరాకరించారు. దీంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ నాయకులు.. ఈ రైతు మహా ధర్నా అనుమతి కోసం హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన హైకోర్టు.. బీఆర్ఎస్ రైతు మహాధర్నాకు అనుమతిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.

## తెలంగాణలో పెరిగిన రాత్రి చలి

(మొదటి తరువాయి)

ఉండదు. అలాంటి వేళ.. భారత వాతావరణ విభాగం కీలక సమాచారం ఇచ్చింది. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం.. హైదరాబాద్ నగర ప్రజలకు శీతాకాలపు చలి గాలుల నుండి ఇప్పుడప్పుడే ఉపశమనం లభించే అవకాశం లేదు. అంతేకాదు.. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ సైతం ప్రకటించింది. ఇక ఉష్ణోగ్రతలు రాత్రి పూట 11 డిగ్రీల సెల్సియస్‌కు తగ్గే అవకాశం ఉందని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. ఆదిలాబాద్, కొమరం భీమ్, మంచిర్యాలు, నిర్మల్, పెద్దపల్లి, కరీంనగర్, జయశంకర్, ములుగు, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, ఉమ్మడి వరంగల్ జిల్లా, వికారాబాద్, మేడ్చల్ - మల్కాజిగిరి, హైదరాబాద్‌తో సహా తెలంగాణలోని వివిధ జిల్లాలకు ఎల్లో అలర్ట్ ప్రకటించింది. ఇక రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, జనగాం, మహబూబాబాద్, భద్రాద్రి, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాలకు సైతం ఇదే వాతావరణం వర్తిస్తోందని స్పష్టం చేసింది. అయితే తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ ఎ÷-లానింగ్ సొసైటీ ప్రకారం.. సంగారెడ్డి జిల్లాలో బుధవారం అత్యల్ప కనిష్ట ఉష్ణోగ్రత 9.3 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. మరోవైపు తెలంగాణలో ఉదయం పూట భారీగా చలి వేస్తోంటే.. మధ్యాహ్నం మాత్రం ఎండలు మాత్రం మండిపోతున్నాయి. ఇంకా ఉదాహరణగా చెప్పాలంటే.. ఉదయం పూట ఉష్ణోగ్రతలు10 డిగ్రీల లోపే ఉంటున్నాయి. కానీ మధ్యాహ్నం కాగానే ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతోంది. మధ్యాహ్నం సమయంలో ఉష్ణోగ్రతలు 30 డిగ్రీల వరకు నమోదు అవుతోంది. హైదరాబాద్‌లో కనిష్టంగా16 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతోంటే.. గరిష్టంగా 32 డిగ్రీలు నమోదవుతున్నట్లు వాతావరణ శాఖ చెప్పింది. అయితే ఈ భిన్న వాతావరణం వల్ల ప్రజలు.. సీజనల్ వ్యాధులతోపాటు ఇతర ఇబ్బందులకు గురయ్యే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించింది.

## ట్రంప్ ఆర్డర్‌తో గందరగోళం

(మొదటి తరువాయి)

అధ్యక్ష పగ్గాలను చేపట్టిన మొదటిరోజే వందకుపైగా కార్యనిర్వాహక ఉత్తర్వులపై సంతకాలు చేశాడు. వీటిలో ముఖ్యమైనది.. జన్మతః పౌరసత్వం రద్దు కూడా ఉంది. ఈ క్రమంలో గర్భిణులు ఇప్పుడు ఫిబ్రవరి 20కి ముందే సిజేరియన్ ద్వారా పిల్లలను కనాలని చూస్తున్నారు. అమెరికాకు వలస వెళ్లిన వారు ఆ గడ్డపై పిల్లలకు జన్మనిస్తే.. ఆ చిన్నారులకు అక్కడి పౌరసత్వం లభించేది. ఆ చట్టాన్ని ట్రంప్ రద్దు చేశారు. ఈ నెల 20తేదీన ప్రమాణస్వీకారం చేసిన ట్రంప్.. అదే రోజు వలసదారుల సిటిజెన్‌షిప్ రద్దు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. సంతకం చేసిన 30 రోజుల్లో ఇది అమల్లోకి వస్తుంది. అందుకు గడువు.. వచ్చే నెల ఫిబ్రవరి 20. అంటే ఫిబ్రవరి 19 వరకు యుఎస్‌లో జన్మించిన పిల్లలు మాత్రమే అమెరికన్ పౌరులుగా ఉంటారు. ఆ గడువు దాటితే ట్రంప్ ఆదేశాల ప్రకారం విదేశీయులు అమెరికా గడ్డపై పిల్లలకు జన్మనిచ్చినా అక్కడి పౌరసత్వం రాదు. ఈ క్రమంలో ఎనిమిది.. తొమ్మిది నెలల్లో ఉన్న గర్భిణీలు తమకు సిజేరియన్ చేయండి బాబోయ్ అంటూ అక్కడి ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు. అలా ఆసుపత్రులకు వస్తున్న వారిలో భారతీయ జంటలే ఎక్కువున్నట్లు అక్కడి వైద్యులు చెప్తున్నారు. కొన్ని జంటలైతే ఏడో నెలలోనూ తమకు సిజేరియన్ చేయమని హాస్పిటళ్లకు వెళ్తున్నారట. ఏడో నెలలో సిజేరియన్ బిడ్డ ఎదుగుదలపై ప్రభావం చూపుతుందని చెప్తున్నప్పటికీ, కొన్ని జంటలు తమను కన్విన్స్ చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని న్యూజెర్సీకి చెందిన ఓ డాక్టర్ మీడియాకు తెలిపారు.

## ఇదేనా రేవంత్ ఇన్నోవేటివ్ ఆలోచన

(మొదటి తరువాయి)

రేవంత్ సర్కార్ ఇన్నోవేటివ్ ఆలోచన, పాలన అంటే ఇదేనా? అని ప్రశ్నించారు. 'వినూత్న ఆలోచన అంటే ఏమిటి ? హైదరాబాద్ ఆధారిత కంపెనీలను స్విట్జర్లాండ్‌లోని దావోస్‌కి వేల మైళ్ల దూరం ప్రయాణించి పెట్టుబడులు ప్రకటించేలా చేయడం! నిజంగా సర్కస్‌లా ఉంది. హైదరాబాద్‌లో చాయ్ తాగుతూ పూర్తి చేయాల్సిన ఒప్పందాలను.. స్విట్జర్లాండ్‌లో హాట్ చాక్లెట్‌తో పూర్తి చేయాల్సి వచ్చింది.' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

## తెలుగు పంచాంగం 24/1/2025,శుక్రవారం

సమయ సమాచారం:
సూర్యోదయం: ఉదయం 6:50
సూర్యాస్తమయం: సాయంత్రం 6:03
తిథి:
కృష్ణ పక్ష దశమి
ప్రారంభం: జనవరి 23 సాయంత్రం 6:05
ముగింపు: జనవరి 24 సాయంత్రం 7:45
నక్షత్రం:
మఘా
ప్రారంభం: జనవరి 23 రాత్రి 8:40
ముగింపు: జనవరి 24 రాత్రి 10:25
శుభ సమయాలు:
అమృతకాలం: ఉదయం 10:20 నుండి 12:00 వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:00 నుండి 12:44 వరకు
అశుభ సమయాలు:
రాహుకాలం: ఉదయం 10:56 నుండి 12:19 వరకు
యమగండం: మధ్యాహ్నం 3:05 నుండి 4:28 వరకు
దుర్ముహూర్తం:
ఉదయం 9:40 నుండి 10:22 వరకు
సాయంత్రం 3:32 నుండి 4:14 వరకు
వర్జ్యం: రాత్రి 7:00 నుండి 8:40 వరకు
పండితుల సూచన:
శుక్రవారం శుక్ర గ్రహానికి సంబంధించి లక్ష్మీదేవి పూజా విశేష ఫలితాలివ్వగలదు. విశేషంగా ధనసమృద్ధి కోసం దానం చేయడం, లక్ష్మీ అష్టోత్తరం పఠనం శ్రేయస్కరం.

## ఆర్కపల్లి గ్రామంలో గ్రామసభ నిర్వహణ



మాడుగుల, జనవరి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఆర్కపల్లి గ్రామంలో ఈరోజు గ్రామసభ నిర్వహించబడింది. ఈ గ్రామసభలో అర్హులైన పేద ప్రజలకు ఇండ్లు మరియు రేషన్ కార్డులు అందించాలనే అంశంపై చర్చించబడింది. లబ్ధిదారుల జాబితాను బహిరంగంగా ప్రకటించాలని, గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉంచి ప్రజలకు తెలియజేయాలని గ్రామస్తులు ఆఫీసర్లను కోరారు. అనర్హులైన వ్యక్తులు లబ్ధిదారుల జాబితాలో ఉండకుండా పేద ప్రజలకు, అర్హులైన వారందరికీ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా పథకాలు అందించాలని ఆఫీసర్లను కోరారు. 6 గ్యారంటీ పథకాలు గ్రామంలో అమలు కావడం లేదని ఆఫీసర్లకు వినతి పత్రం అందజేశారు. గవర్నమెంట్ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యదర్శి దండు శ్రీనివాస్ గౌడ్, బీజేపీ నాయకులు ఆదిమల్లగిరి సైదులు, రామకృష్ణ, బిఆర్ఎస్ నాయకులు శివలింగం, శంకర్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు కూడా ఈ సమావేశంలో సక్రియంగా పాల్గొని, తమ సమస్యలను అధికారులకు తెలియజేశారు.

## ఫిబ్రవరి 5నే ప్రధాని మోదీ కుంభస్నానం ఎందుకు?



ప్రయాగ్ రాజ్, జనవరి 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)
ప్రధాని మోదీ ఫిబ్రవరి 5న కుంభ స్నానం చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఆయన ఫిబ్రవరి 5నే మహా కుంభ స్నానానికి ఎందుకు వెళ్తున్నారనే ప్రశ్న అందరి మదిలో మెదులుతోంది. ఫిబ్రవరి 5.. మాఘ మాసం, గుప్త నవరాత్రి, అష్టమి తిథి(ఉత్తరాదిన) రోజున ప్రధాని మోదీ కుంభమేళాలో పుణ్యస్నానం చేయనున్నారు. ఆరోజున స్నానం చేయడం, ధ్యానం చేయడం ఎంతో మంచిదని హిందూ పురాణాలు చెబుతున్నాయి.

## శంషాబాద్ నుంచి వియత్నాంకు విమాన సర్వీస్



హైదరాబాద్, జనవరి 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):
మార్చి 18నుంచి శంషాబాద్- వియత్నాం మధ్య విమాన సర్వీస్ అందుబాటులోకి రానుంది. వియట్జెట్ సంస్థ నడిపే ఈ విమాన సర్వీసులు వారంలో రెండు రోజులు (మంగళ, శనివారం) మాత్రమే అందుబాటులో ఉంటాయి. హొచిమన్ సిటీ(వియత్నాం) నుంచి రాత్రి 7.40కు బయల్దేరే ఫ్లైట్ రాత్రి 10.35కు శంషాబాద్ ఎయిర్పోర్టుకు చేరుతుంది. రాత్రి 11.35కు శంషాబాద్లో బయల్దేరి, తర్వాతి రోజు ఉదయం 5.30 గంటలకు వియత్నాం చేరుతుంది.

# మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 15000 ఆర్థిక సాయం

కద్తాల్, జనవరి 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)
కద్తాల్ మండలంలోని పలు మృతుల కుటుంబాలను జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కద్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పరామర్శించి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం అందించారు. కద్తాల్ మండల కేంద్రానికి చెందిన దేవరీ శాంతమ్మ, కుమ్మరి లక్ష్మయ్య మృతదేహాలకు పూలమాలేసి నివాళులర్పించారు. అనంతరం సిద్ది గారి శివ దశదినకర్మ కార్యంలో పాల్గొన్నారు. ఒక్కొక్క కుటుంబానికి 5000 రూపాయలు చొప్పున మూడు కుటుంబాలకు అందించగా కద్తాల్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ సిద్ధిగారి శివ కుటుంబానికి 30000 ఆర్థిక సాయం అందించారు. అనంతరం రావిచెడు గ్రామానికి చెందిన కుమ్మరి మల్లయ్య హార్ట్ ఎటాక్ తో మరణించిన విషయం తెలుసుకున్న వెంటనే మల్లయ్య కుటుంబాన్ని పరామర్శించి మల్లయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం



రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సేవ్య నాయక్ మాజీ ఎంపీటీసీ కుమార్ రైతు సమితి అధ్యక్షులు నరసింహ బాలకృష్ణ మాజీ ఏఎంసీ డైరెక్టర్ లాయక్ ఆలీ మాజీ ఉపసర్పంచ్ శారదా పాండు మాజీ వార్డు సభ్యులు గణేష్ నాయకులు అంజి జితేందర్ రెడ్డి రమేష్ పవన్ కృష్ణ శ్రీకాంత్ రమేష్ సురేష్ దాసు వెంకటేష్ శివ యాదయ్య శ్రీశైలం సైదులు టిక్ లాల్ కృష్ణ కుమార్ ఇమ్రాన్ మల్లేష్ శ్రీను రాజా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చందనా బ్రదర్స్ సెల్లార్లులో బైకులు మాయం

-నిఘా నేత్రాలు లేని వైనం
-దొంగతనాలు జరుగుతున్న పట్టించుకోని యజమాన్యం
-న్యాయం జరగాలని చందన బ్రదర్స్ షాపింగ్ మాల్ ఎదుట ధర్నా




షాద్ నగర్, జనవరి 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పరిగి రోడ్ లో గల చందనా బ్రదర్స్ షాపింగ్ మాల్ లో గత కొంతకాలంగా సెల్లార్ లో ఉంచిన బైకులు దొంగతనం అవుతున్నానని అక్కడ పనిచేసే సిబ్బంది యజమానానికి తెలిపిన పట్టించుకోలేదని ఈరోజు ఉదయం షాపింగ్ మాల్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఇంత పెద్ద షాపింగ్ మాల్ ఉన్నప్పటికీ నిఘా నేత్రాలు ఉండకపోవడం దారుణమని సిబ్బంది తెలిపారు. యజమాన్యం తక్షణమే స్పందించి మాకు జరిగిన అన్యాయానికి న్యాయం జరగాలని కోరారు.

## చెగూరులో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ఘన స్వాగతం

-భారీ పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికిన మాజీ ఎంపీపీ ఎమ్ శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు



నందిగామ, జనవరి 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)
నందిగామ మండలం చేగూరు గ్రామంలో ప్రత్యేకాధికారి రాజేశ్వర్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభకు విచ్చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ కు ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్ భారీ పుష్పగుచ్ఛం తో స్వాగతం పలికారు. తమ అభిమాన నేత చేగూరు కు చేరుకోగానే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పూలమాలలతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు పసుల బుచ్చ య్య, మంకాల శ్రీశైలం, బుయ్యని వీరేందర్ గౌడ్, ఆవుల శివ, వెంకట చారి,గుండాల వేణుగోపాల్, సాములయ్య నరేందర్, ఎం రాజు గౌడ్,ఎం శ్రీనివాస్ గౌడ్,ధరూర్ సతీష్ గౌడ్, సాలయ్య, పసుల పాండు, సాములయ్య, మంగల్ యాదగిరి తదితరులున్నారు.

## సోషల్ మీడియాలో ఇంటి చిరునామా పెట్టొద్దు..

- వ్యూస్ కోసం హోం టూర్స్ వద్దు
- ఊరెళ్తున్నామంటూ పోస్టులు పెట్టొద్దు
- తెలంగాణ పోలీసుల సూచన



హైదరాబాద్, జనవరి 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)
సోషల్ మీడియా వినియోగం విస్తృతంగా పెరిగిపోతున్న నేపథ్యంలో నేరగాళ్లు దీన్ని కూడా తమకు ఒక అవకాశంగా మలచుకుంటున్నారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే చాలా మంది తమకు సంబంధించి ఎప్పటికప్పుడు అప్‌డేట్స్‌ను పోస్ట్ చేస్తుంటారు. తమ స్టేట్‌సతోపాటు తాము ఏం చేస్తున్నదీ, ఎక్కడికి వెళ్తున్నదీ వంటివి మెసేజ్‌లు పెడుతుంటారు. ఇలాంటి వాటిని నేరగాళ్లు తమకు అనుకూలంగా మలచుకునే అవకాశం ఉందని, వీటి పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ పోలీసులు సూచిస్తున్నారు. సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని పోస్ట్ చేసే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలంటున్నారు. వ్యూస్ (వీక్షణలు), లైక్స్ కోసం దినచర్యను పోస్ట్ చేయవద్దని, ముఖ్యంగా ఊరెళు_న్నామంటూ పోస్ట్‌లు చేయడం యమ డేంజర్ అంటూ 'ఎక్స్' ద్వారా పోలీసులు సూచిస్తున్నారు. యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ లలో వ్యూస్ కోసం హోంటూర్స్ (ఇంటిని చూపించడం) చేయవద్దని, సోషల్ మీడియాలో ఇంటి చిరునామాను బహిర్గతం చేయవద్దని పోలీసులు పేర్కొంటున్నారు..

## యుద్ధం ఆపాల్సిందే.. పుతిన్ కు ట్రంప్ స్ట్రాంగ్ వార్నింగ్



హైదరాబాద్, జనవరి 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)
ఉక్రెయిన్తో యుద్ధం ఆపాలని అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ రష్యా అధ్యక్షుడు పుతిన్ను హెచ్చరించారు. లేదంటే భారీ ఆంక్షలు విధిస్తామని స్పష్టం చేశారు. రష్యా నుంచి అమెరికాకు దిగుమతి అయ్యే వస్తువులపై భారీగా పన్నులు, టారిఫ్లు విధిస్తామని తెలిపారు. తాను అధ్యక్షుడిగా ఉండి ఉంటే ఈ వార్ ప్రారంభమయ్యేదే కాదన్నారు. యుద్ధానికి ముగింపు పలకాల్సిన సమయం ఆసన్నమైందని, ఇక నుంచి ఒక్క ప్రాణం కూడా పోయేందుకు వీల్లేదన్నారు..

# మహా కుంభమేళాకు పోటెత్తుతున్న భక్తులు



**ప్రయాగ్ రాజ్, జనవరి 23(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళాలో 10 రోజుల్లోనే ఏకంగా 10 కోట్ల మంది భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. త్రివేణి సంగమ స్థలికి భక్తులు బారులు తీరుతున్నారు. కుంభమేళాకు చేరుకోవడానికి రైళ్లు, విమానాలపై ఆధార పడుతున్నారు.కుంభమేళాలో పుణ్యస్నానాలు ఆచరించే విషయం లో పలు అంశాలు దృష్టిలో పెట్టుకోవాలని వేద పండితులు సూచిస్తున్నారు. కోట్లాది భక్తుల పుణ్య స్నానాలతో సందడిగా కనిపిస్తున్న మహా కుంభమేళా దృశ్యాలను ఇస్రో విడుదల చేసింది.

## మాలే లక్ష్మయ్య చిత్రపటానికి నివాళి



**కడ్తాల్, జనవరి 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కడ్తాల్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాలే మల్లేష్ గౌడ్ తండ్రి మాలే లక్ష్మయ్య ఇటీవల మృతి చెందాడు. ఈ రోజు కడ్తాల్ మండల కేంద్రంలో ఎంబీఏ గార్డెన్ లో మాలే లక్ష్మయ్య గౌడ్ దిశదినకర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా, పీసీసీ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శి బీక్యా నాయక్ చేగూరి వెంకటేష్, శంకర్, యాదయ్య, మల్లయ్య తదితరులు పాల్గొని మాలే లక్ష్మయ్య చిత్ర పటానికి పూలమాలతో నివాళి అర్పించారు. అనంతరం కుమారుడు మల్లేష్ గౌడ్ ను పరామర్శించారు.

## విలువైన మొబైల్ ఫోన్ రికవరీ చేసిన ఆమనగల్ పోలీసులు



**ఆమనగల్లు, జనవరి 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తలకొండపల్లి మండలం పడకల్ గ్రామానికి చెందిన కుమార్ తన 40 వేల రూపాయల విలువైన వన్ ప్లస్ మొబైల్ ఫోన్ ని ఆమనగల్ పట్టణంలో పోగొట్టుకున్నాడు. ఫోన్ పోగొట్టుకున్నాడు తెలుసుకున్న క్షణం నుండి, అతడు వెంటనే ఆమనగల్ పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ వెంకటేష్ కి ఫిర్యాదు చేశాడు. వెంటనే స్పందించిన ఆమనగల్ పోలీసులు సిఈఐఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి ఫోన్ ని ట్రేస్ చేశారు. ఆపై బాధితుడైన కుమార్ కు ఎస్ఐ వెంకటేష్ ఫోన్ ని తిరిగి అందజేశారు. తన విలువైన ఫోన్ ని కనుగొని తనకు అప్పగించినందుకు కుమార్ పోలీసులకు ధన్యవాదాలు తెలియజేశాడు.

## ఏపీ కొత్త డీజీపీగా హరీశ్కుమార్ గుప్తా!!!



**అమరావతి,23(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఏపీ రాష్ట్ర నూతన డీజీపీగా హరీశ్కుమార్ గుప్తా నియమితులయ్యే అవకాశముంది. 1992 బ్యాచ్కు చెందిన ఆయన ప్రస్తుతం విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగం డైరెక్టర్ జనరల్గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈనెల 31న ప్రస్తుత డీజీపీ సీహెచ్ ద్వారకా తిరుమలరావు పదవీవిరమణ చేయనున్న నేపథ్యంలో హరీశ్కుమార్ గుప్తాను డీజీపీగా నియమించనున్నట్లు సమాచారం. సార్వత్రిక ఎన్నికల సమయంలో హరీశ్ కుమార్ గుప్తాను ఎన్నికల సంఘం డీజీపీగా నియమించిన విషయం తెలిసిందే.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తాం





**-కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**కడ్తాల్, జనవరి 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలన్ని అమలు చేస్తామని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందిస్తామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల పరిధిలోని మైసిగండి గ్రామంలో గురువారం పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం ఏర్పాటు చేసిన గ్రామసభకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసాను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు గ్రామసభలలో దరఖాస్తుచేసుకోవాలని కోరారు. రాజకీయ పార్టీలు తీతంగా సంక్షేమ పథకాలను అందజేస్తామని, కల్వ కుర్తి ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం మన అందరి ఆదృష్టమని, ఎక్కడ లేని విధంగా ప్రజల సౌకర్యం కోసం, కల్వకుర్తి నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు బీటీ రోడ్ల ఏర్పాటుకు నిధులును మంజూరు చేశామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీ పీసీసీ సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్ గౌడ్, అమనగల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత, వైస్ చైర్మన్ గుడురు భాస్కర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీవో సుజాత, ఇన్స్పెక్టర్ శివప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యట నరసింహ, మాజీ సర్పంచులు తులసి రామ్ నాయక్, శేఖర్ గౌడ్, నరేష్ నాయక్, హిరసింగ్, జోహార్ లాల్, అదికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కాటమయ్య గుట్టపై విగ్రహావిష్కరణ వేడుకలకు ఆచారికి ఆహ్వానం



**ఆమనగల్లు, జనవరి 22 (నీలగిరి ఎక్స్ప్రెస్)**
ఈనెల 30, 31 తేదీలలో ఆమనగల్లు లోని కాటమయ్య గుట్టపై శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మరియు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ కార్యక్రమాలకు ఆహ్వాన పత్రికను జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, రాష్ట్ర బీజేపీ నాయకులు హరిప్రసాద్ కు కంఠమహేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ, బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 350 సంవత్సరాల క్రితమే దళిత, బడుగు, బలహీన వర్గాలను ఐక్యం చేసి గోల్కొండ కోటను జయించిన గొప్ప యోధుడని చెప్పారు. ఆయన స్ఫూర్తితో నేడు దళిత, బహుజనులు, బడుగు బలహీనవర్గాలు ఏకమై రాజ్యాధికారాన్ని సాధించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇటువంటి బహుజన వీరుని విగ్రహాన్ని ఆమనగల్లు మున్సిపాలిటీ కేంద్రం లోని కాటమయ్య గుట్టపై ఆవిష్కరించడం దళిత, బడుగు, బలహీన వర్గాలకు మరియు తాలూకాలోని గౌడ సోదరులందరికీ గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాలూకా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మరియు కంఠమేశ్వర దేవాలయ చైర్మన్ చుక్కల్లాజి గౌడ్, దేవాలయ కమిటీ ఉపాధ్యక్షులు పల్లి నారాయణ గౌడ్, దూసకంటి యాదయ్య గౌడ్, దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి గంగా రవీందర్ గౌడ్, ఆమనగల్లు మున్సిపాలిటీ గౌడ సంఘం అధ్యక్షులు గజ్జ వెంకటయ్య గౌడ్, గౌరవాధ్యక్షురాలు గజ్జ యాదమ్మ, దేవాలయ కమిటీ ఆర్థిక కార్యదర్శి గజ్జ పెద్ద బాలకృష్ణ గౌడ్, ఆమనగల్లు మండల గౌడ సంఘం అధ్యక్షులు చుక్క నిరంజన్ గౌడ్, ఆమనగల్లు మున్సిపాలిటీ గౌడ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గోదా సతీష్ గౌడ్, కోశాధికారి గజ్జ నరసింహ గౌడ్, గజ అల్లాజి గౌడ్, ఆమనగల్ మున్సిపల్ కౌన్సిలర్లు చెక్కల లక్ష్మణ్, దుడ్డు కృష్ణ, గజ్జ కేశవులు గౌడ్, గజ్జ కుమార్ గౌడ్, పల్లి శ్రీధర్ గౌడ్, గజ జంగయ్య గౌడ్, పాపన్న యువజన సంఘం గౌరవాధ్యక్షులు గుండ్రాతి కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు ఆదేశానుసారం ఆర్టిఐ కమిషనర్ లను నియమించాలి

**-సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జనగామ జిల్లా ఇంఛార్జ్ ఎలమకంటి నాగరాజు**




**హైదరాబాద్,జనవరి 23( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
హైదరాబాదులోని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ పాల్గొని, జనగాం జిల్లా ఇంఛార్జి గా ఏలమకంటి నాగరాజు ను ఏకగ్రీవంగా నియమించడం జరిగింది. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామ గ్రామాన సమాచార హక్కుచట్టం గురించి ప్రజలకు, మరి ముఖ్యంగా యువకులకు చట్టాల పరంగా అవగాహన కల్పించి, వారిలో ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకునే విధంగా అవగాహన సదస్సు కార్యక్రమాలు నిర్వహిస్తామని అలాగే సమాచారం కోసం దరఖాస్తు పెట్టిన దరఖాస్తుదారుడుకి సరైన సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని,అలాగే హైకోర్టు,సుప్రీంకోర్టు ఆదేశానుసారం సమాచార హక్కు చట్టం కమిషనర్లను వెంటనే నియమించాలని, సమాచార హక్కు చట్టం కమిషనర్ ఆఫీసులో కమిషనర్ లు లేక కొన్ని వేల దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయి.ప్రజాపాలనలో పారదర్శకత అందించాలంటే ఆర్టిఐ కమిషనర్లను నియమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియా రెడ్డి,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్, వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు గౌసుద్దీన్ మహమ్మద్ షేక్, రాజు, మెహరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గుండాల గ్రామంలో మహాశివరాత్రి జాతర

**– నేడు టెండర్ల బహిరంగ వేలంపాట**

**వెల్దండ, జనవరి 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వెల్దండ మండల పరిధిలోని గుండాల గ్రామంలో శ్రీ అంబ రామలింగేశ్వర స్వామి దేవస్థానములో మహాశివరాత్రి జాతర పర్వదినాన్ని పురస్కరించుకుని 2025 వ సంవత్సరానికి కొబ్బరికాయలు, లడ్డు, పులిహోర బహిరంగ వేలంపాటను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం దేవాలయ ప్రాంగణంలో రేపు 24/1/2025 శుక్రవారం మధ్యాహ్నం 1:30 గంటలకు ప్రారంభమవుతుంది.
ఇందులో ఆసక్తి కలిగిన వ్యాపారస్తులు పాల్గొనవచ్చని శ్రీ అంబ రామలింగేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ మల్లెపల్లి సందీప్ రెడ్డి పత్రికా ప్రకటనలో తెలిపారు.

# అభివృద్ధిలో ప్రజలు పాలుపంచుకోవాలి

**-తల్లోజు ఆచారి**

**ఆమనగల్లు, జనవరి 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డులో అంబేద్కర్ కాలనీ నుంచి బ్రహ్మంగారి కాలనీ వరకు మున్సిపల్ నిధులు రూ. 10 లక్షలతో చేపట్టే అంతర్గత మురుగు కాలువ (భూగర్భ డ్రైనేజీ) మరియు మంచినీటి పైపులైన్ నిర్మాణం పనులను గురువారం జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, వార్డు కౌన్సిలర్ శెట్టి మల్ల చెన్నకేశవులు, పాలకవర్గం సభ్యులు, మున్సిపల్ అధికారులు, కాలనీ వాసులతో కలిసి చైర్మన్ రాంపాల్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా తల్లోజు ఆచారి మాట్లాడుతూ, మున్సిపాలిటీ పరిధిలోని 15 వార్డుల్లో రూ. 85 లక్షలతో చేపట్టే అభివృద్ధి పనుల్లో ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజా పర్యవేక్షణ ఉన్నప్పుడే అభివృద్ధి పనులు ఆశించిన రీతిలో ముందుకు సాగుతాయని తెలిపారు. పట్టణ అభివృద్ధికి మున్సిపల్ పాలకవర్గం నిరంతరం కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కండె హరి ప్రసాద్, బీజేపీ మండల అధ్యక్షులు ఎర్రవోలు శ్రీను (కేకే), మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు కర్నాటి విక్రం రెడ్డి, కాలనీవాసులు గోసుల యాదయ్య, ధార చంద్రయ్య, ఏకుల శ్రీను, మద్దెల మల్లేష్, తలారి శివ, ఎన్ పవన్ కళ్యాణ్, నీరటి పర్వతాలు, గుండమల్ల జంగయ్య, యాట ముత్యాలు, లండన్ బాబయ్య, తలారి రామచంద్రయ్య, పేరుమాల్ల వెంకటయ్య, కౌన్సిలర్లు చెక్కల లక్ష్మణ్, గోరేటి జ్యోతి నరసింహ, బైక్ని యాదమ్మ, శ్రీశైలం యాదవ్, దుడ్డు కృష్ణ యాదవ్, కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అర్హులందరికీ పథకాలు వర్తింప చేయాలి

**-కౌన్సిలర్ వాకిటి శ్రీధర్**

**వనపర్తి, జనవరి 23 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వనపర్తి పట్టణం 30వ వార్డులో బుధవారం నిర్వహించిన వార్డు సభలో అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు వర్తింప చేయాలని స్థానిక కౌన్సిలర్ వాకిటి శ్రీధర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం నుంచి నయవంచనకు పాల్పడుతుందని, ప్రజలకు వార్డు సభల గురించి సమాచారం అందించడంలో అధికారుల నిర్లక్ష్యం ఉందని ఆయన విమర్శించారు. ప్రజాపాలన వార్డు సభ గ్రామసభలో భాగంగా ఈరోజు వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో 30వ వార్డులో జరిగిన సభలో, కౌన్సిలర్ వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు.
వృద్ధాప్య పింఛన్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కొరకు ఇప్పటికే మూడుసార్లు దరఖాస్తు తీసుకున్నారని, మళ్లీ కొత్తగా వార్డు సభల పేరుతో కొత్త నాటకానికి తెర లేపారని విమర్శించారు. అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, పింఛన్లు ఇవ్వాలని, లేని ఎడల ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల గతంలో నిర్వహించిన సర్వేలో దరఖాస్తుదారుల ఎంపికలో అన్యాయం జరిగిందని, 152 మంది దరఖాస్తు చేసుకోగా కేవలం 40 మందిని మాత్రమే ఎంపిక చేశారని, అసలైన పేద బడుగు బలహీన వర్గాలను విస్మరించారని సాక్ష్యాలతో సహా గ్రామసభలో చూపించారు. ఈరోజు జరిగిన వార్డు సభల సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో మున్సిపల్ కమిషనర్ పూర్తిగా విఫలమయ్యారని, గతంలో ప్రతి వార్డులో ప్రజలందరికీ సమాచారం అందించడానికి టామ్ టామ్ చేయించి మైకు ద్వారా ప్రచారం చేసి గ్రామసభకు రావాలని ఆహ్వానించేవారని, మున్సిపల్ కమిషనర్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లినా పట్టించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దరఖాస్తు చేసుకోలేని ప్రజలకు అన్యాయం జరిగితే కమిషనర్ బాధ్యత వహించాలని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తో పాటు, వార్డు అధికారి అరుణ్ కుమార్, అశోక్ కుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎండీ ముక్తదార్, తిరుపతయ్య, లక్ష్మి, హిమబిందు, మురళి, రమణ, శివాజీ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**-వనపర్తి ఆర్టీవో మానస**

**వనపర్తి, జనవరి 23(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలని క్రీడలు మానవ జీవితానికి విజయ రహస్యాలు అని వనపర్తి ఆర్టీవో మానస అన్నారు.
వనపర్తి జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ హైస్కూల్ లో రిపబ్లిక్ డే పురస్కరించుకుని గురువారం విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్టీవో మానస హాజరయ్యారు. కబడి, కోకో క్రీడలను ఆమె ప్రారంభించి ఇరు జట్ల కెప్టెన్లను పిలిచి టాస్ వేశారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడల్లో విద్యార్థులు రాణించాలని, చదువుతోపాటు క్రీడల్లో అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. క్రీడల గొప్పతనం గురించి క్రీడాకారులు తమ జీవితంలో సాధించిన విజయాలపై విద్యార్థులకు వివరిస్తూ పాఠశాలలు చదువుతో పాటు క్రీడలను కూడాఅందిస్తూ విద్యార్థులకు జీవితాలను అద్భుతంగా తీర్చిదిద్దే వికాస కేంద్రాలని ఆమె అన్నారు. ప్రతిరోజు ప్రతి విద్యార్థి కొంత సమయం క్రీడల కోసం కేటాయించాలని సూచించారు. ప్రతిరోజు ఆటలు ఆడడం వల్ల విద్యార్థులు రోజంతా ఉత్సాహంగా ఉండడంతో పాటు రక్తప్రసరణ బాగా జరుగుతుందని, దీంతో చురుకుగా ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి గొప్ప క్రీడాకారులు కావాలని కలలు కంటారు కానీ గొప్పగా కావాలంటే నిరంతర సాధన చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ప్రయత్నాలు చేస్తేనే ప్రపంచ స్థాయి ఆటగాళ్లలో మీరు ఒకరు కావచ్చని, చరిత్రలు అందరూ చదువుతారు కానీ కొందరు మాత్రమే చరిత్రను సృష్టిస్తారని గుర్తు చేశారు. ఇవన్నీ గొప్ప ప్రయత్నాల ద్వారానే సాధ్యమవుతుందని విద్యార్థులకుఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి అబ్దుల్ అహ్మద్ ముబీన్ ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# నేతాజీ సుభాష్ చంద్రబోస్ కు ఘనంగా నివాళులు

**వనపర్తి, జనవరి 23(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
గురువారం బిజెపి వనపర్తి పట్టణ కమిటీ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో 11వ వార్డు నాగవరం తండాలో సంవిధాన్ గౌరవ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ పరమ దేశభక్తుడు అపర మేధావి నేతాజీ సుభాష్ చంద్రబోస్ సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్రం సాధించగలమని నమ్మి అజాద్ హింద్ ఫౌజ్ ను స్థాపించి లక్షలాది మందిని నడిపించారని రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో జర్మనీ,జపాన్ల సహకారంతో బ్రిటిష్ వలస పాలనకు చరమగీతం పాడడానికి పోరాటం కొనసాగించారని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2021 లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పరాక్రమ దివస్ గా ప్రకటించారని ప్రతి ఏటా జనవరి 23న దేశవ్యాప్తంగా పరాక్రమ దివస్ నిర్వహించడం జరుగుతుందని నేతాజీ జయంతి వేడుక సందర్భంగా నేటి సమాజం ఆయుధ జీవితం నుంచి దేశభక్తి ధైర్యసహసాలు అలవర్చుకోవాలని నేతాజీ సుభాష్ చంద్రబోస్ మరణం ఇప్పటికీ రహస్యంగానే ఉందని 1945 ఆగస్టు 18 టోక్యో వెళుతూ తైవాన్ విమాన ప్రమాదంలో మరణించారని పేర్కొంటారని జననమే తప్ప మరణం లేని మహానేత నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు డి నారాయణ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబి రెడ్డి వెంకట్ రెడ్డి ,రాష్ట్ర నాయకులు బి శ్రీశైలం ,పురుషోత్తం రెడ్డి, జ్యోతి ,రమణ ,కదిరే మధు ,జిల్లా నాయకులు భాశెట్టి శ్రీను ,సీతారాములు ,పెద్దిరాజు గోపీనాథ్ యాదవ్ ,కృష్ణ గౌడ్ ,పట్టణ నాయకులు రాజశేఖర్ గౌడ్ ,సంద వెంకటేష్ ,నల్లవోతుల అరవింద ,రవికుమార్ ,నవీన్ చారి ,గోవింద్ ,దుప్పల్లి వెంకటేష్ ,ఎద్దుల రాజు ,చాణక్య తదితరులు పాల్గొన్నారు.



# చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



**తలకొండపల్లి, జనవరి 23 (నీలగిరి ఎక్స్ప్రెస్)**
తలకొండపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సాయి శాస్త్ర పాఠశాల విద్యార్థులతో కలిసి ఈ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా, బీజేవైఎం కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్ ముదిరాజ్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమర యోధులు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు సుభాష్ చంద్రబోస్ గారు భారత మాత దాస్య సంకెళ్లు విముక్తికై ప్రతి భారతీయుడు సమర యోధుడిలా పోరాడాలని పిలుపు ఇచ్చిన గొప్ప వీరుడు అని కొనియాడారు. "నేడు మనం ఇంత స్వేచ్ఛగా జీవించడం దానికి ప్రధాన కారణమైనవారు నేతాజీ గారు. ఆయన స్ఫూర్తితో, యువతను చైతన్యం చేస్తూ దేశానికి సైనికులా కవచంలా తీర్చిదిద్దిన నాయకులు" అని పద్మ అనిల్ ముదిరాజ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు శ్రీనివాస్, శ్రీను యాదవ్, బీజేపీ మరియు బీజేవైఎం నాయకులు రమేష్, శ్రీహరి, మధు, కుమార్, మణికంఠ, పాఠశాల టీచర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## జరుపుల తండా గ్రామంలో గ్రామ సభ నిర్వహణ



**మాడుగుల, జనవరి 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మాడుగుల మండలంలో జరుపుల తండా గ్రామపంచాయతీలో స్పెషల్ ఆఫీసర్ ధీరజ్ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ విభాగం నుండి రవీందర్ రెడ్డి, ఉపాధి హామీ నుండి టీ.ఏ చంద్రశేఖర్, అగ్రికల్చర్ విభాగం ఏఈవో, మాజీ సర్పంచ్ హీరా దేవి, ఉప సర్పంచ్ జైపాల్ నాయక్, మాజీ ఎంపీపీ జైపాల్ నాయక్, డీలర్ లక్యానాయక్, విజయ్ కుమార్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు మాడుగుల, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అంగన్వాడి టీచర్, ఆశ వర్కర్లు, గ్రామ ప్రజలు, యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త రేషన్ కార్డులు, పాత రేషన్ కార్డు మార్పులు చేర్పులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా (భూమిలేని వ్యవసాయ కూలీలకు మంజూరు), ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులకు తెలియపరచడం జరిగింది. అదేవిధంగా ఏమైనా అభ్యంతరాలు ఉంటే పరిశీలించి దరఖాస్తులు తీసుకుంటామని గ్రామ కార్యదర్శి నరేందర్ తెలిపారు.

# భారతదేశ చరిత్ర కీర్తి కిరీటం మన సుభాష్ చంద్రబోస్

-స్వర్ణకారసంఘం మాజీ అధ్యక్షులు కొండోజు గోపీనాథ్



**వనపర్తి, జనవరి 23(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
జనవరి 23 సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా వనపర్తి స్వర్ణకార సంఘం మాజీ అధ్యక్షుడు కొండోజు గోపీనాథ్ ఎ కే సంఘభనము లో సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ భారతీయ చరిత్ర లో కీర్తి కిరీటం అని అన్నారు. భారతదేశ చరిత్ర పుటల్లో కీర్తి కిరిటాల్లనిలిచిపోయిన కొద్దిమంది ప్రముఖులలో మొట్టమొదటి వారు మన సుభాష్ చంద్రబోస్ అని,పరాయి దేశపు దాస్య శృంకలాలలో మగ్గుతున్న భారతదేశాన్ని విముక్తి కలిగించిన నాయకుడని, భారతీయులను ఉన్నత శిఖరాలకు బాటలు వేసిన గొప్ప మహా వ్యక్తి అని, వనపర్తి స్వర్ణకార సంఘం మాజీ అధ్యక్షులు కొండోజు గోపీనాథ్ అన్నారు.

# జీడిమెట్లలో రోడ్డు రోలర్ దొంగిలించిన నలుగురు దొంగలు అరెస్టు



**జీడిమెట్ల, జనవరి 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు రోలర్ దొంగిలించిన నలుగురు అంతర్రాష్ట్ర దొంగల ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. ఒకరు పరారీలో ఉన్నారు. ఈ నెల 21న జీడిమెట్ల ఇండస్ట్రియల్ పార్క్ సమీపంలో రోడ్డు రోలర్ (నెంబర్: AP 13 7212) ను దొంగిలించిన కేసులో నిందితులను అరెస్టు చేసిన పోలీసులు, వారి వద్ద నుండి డీసీఎం లో ఉన్న రోడ్డు రోలర్ తో పాటు 2 భారీ క్రేన్ లు, 4 మొబైల్ ఫోన్ లను సీజ్ చేశారు. యజమాని లక్ష్మణ్ ఫిర్యాదుతో కేసు నమోదు చేసి, సీసీ కెమెరాల ఆధారంగా కేసును ఛేదించి రోడ్డు రోలర్ స్వాధీనం చేసుకున్నారు.
నిందితులు అఫ్రోజ్ అహ్మద్ పటేల్ (24), మొహమ్మద్ ఇబ్రహీం (31), షేక్ అన్వర్ (35), బల్లా రామ్ సత్యనారాయణ (47) గా గుర్తించారు. వీరు గతంలో కూడా రోడ్డు రోలర్ దొంగిలించిన పాత నేరస్థులుగా పోలీసులు గుర్తించారు. పరారీలో ఉన్న సయ్యద్ ముస్తఫా కోసం గాలిస్తున్నారు. స్వాధీనం చేసుకున్న ఆస్తి విలువ సుమారు 30 లక్షల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు. నిందితులను రిమాండుకు తరలించారు.

# ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పర్యటన

**ఇబ్రహీంపట్నం, జనవరి 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని కో హడ ప్రాంతంలో ప్రజా పాలనలో భాగంగా రూ. 2000 కోట్లతో 200 ఎకరాల్లో నూతన మార్కెటింగ్ కమిటీకి శంకుస్థాపన చేస్తామని రాష్ట్ర రోడ్డు భవనాల మరియు సినిమా ఆటోగ్రాఫ్ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. అదేవిధంగా, దేశంలోనే అతిపెద్ద అధునాతన వ్యవసాయ మార్కెట్ ఏర్పాటుపై మంత్రివర్గం నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల మరియు సినిమా ఆటోగ్రాఫ్ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గురువారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల మున్సిపాలిటీలో మల్ రెడ్డి రంగారెడ్డి తో కలిసి ప్రజా పాలనలో భాగంగా అభివృద్ధి పనుల్లో భాగంగా కార్యక్రమానికి శంకుస్థాపన చేశారు. ప్రారంభోత్సవం అనంతరం కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధిలో కొత్త శకం ప్రారంభమవుతుందని, ప్రజల భాగస్వామ్యంతో ఈ అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతం అవుతాయని అన్నారు.

# ఉర్కొండలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**ఉర్కొండ, జనవరి 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**



ఉర్కొండ మండల పరిధిలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలు నవ భారతి అసోసియేషన్ ఫర్ ఎడ్యుకేషన్, హెల్త్, గేమ్ ఆర్ట్స్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉర్కొండలోని నేతాజీ విగ్రహం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల గ్రామ పెద్దలు, యువతీ యువకులు, విద్యార్థులు, అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాణిక్యాల శ్రీనివాసులు, నవ భారతి అసోసియేషన్ అధ్యక్షులు, నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# నేడు జేపీ దర్గాను సందర్శించనున్న ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం



**కొత్తూరు, జనవరి 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కొత్తూరు మండల పరిధిలోని జేపీ దర్గాలో శుక్రవారం రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం సందర్శన చేయనున్నారు. ఈ సందర్భంగా, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు, జిల్లా నాయకులు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, పార్టీ సభ్యులు మరియు అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కడ్తాల మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పోతుగంటి అశోక్ కోరారు.

# బొల్లిగుట్ట తండాలో పశు వైద్య శిబిరం



**వెల్దండ, జనవరి 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: వెల్దండ మండల పరిధిలోని బొల్లిగుట్ట తండా లో టీఎస్ఎల్డీఏ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. పాల ఉత్పాదనలు అభివృద్ధి సాధించిన రైతులకు ఈ కార్యక్రమంలో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్యాంసుందర్, అగ్నివేష్ విజయ డైరీ అధ్యక్షుడు సహదేవుడు, పాడి రైతులు దన్ సింగ్, కిషన్, వెంకటయ్య, సీతారాం, అంజయ్య, మురళి, నరేష్ తదితరులు పాల్గొన్నారు. పశు వైద్య సిబ్బంది నరేష్ రెడ్డి, నరసింహ, గోపాలమిత్ర సూపర్వైజర్ లక్ష్మయ్య, గోపాలమిత్రులు మొగులయ్య, విజేందర్, బాలు ఈ కార్యక్రమంలో సక్రియంగా పాల్గొన్నారు.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభం

**ఇబ్రహీంపట్నం, జనవరి 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని బాటసింగారం గ్రామంలో ఈరోజు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతిని పురస్కరించుకొని కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా, మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. ఒక క్రీడాకారుడిగా క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు వివరించారు. కబడ్డీ క్రీడ జాతీయ క్రీడగా గ్రామీణ ప్రాంత క్రీడాకారులు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో త్వరలో క్రీడాకారుల కోసం స్పోర్ట్స్ యూనివర్సిటీ మరియు స్పోర్ట్స్ అకాడమీ నెలకొల్పనున్నట్లు తెలిపారు బాటసింగారం గ్రామంలో సమస్యలు లేకుండా చూస్తానని, అర్హులైన ప్రతి పేదవారికి సంక్షేమ



పథకాలు అందజేస్తామని మల్ రెడ్డి రంగారెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా టాస్ చేసి కబడ్డీ క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్, వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కరాచారి, పెద్ద అంబర్ పేట మున్సిపల్ చైర్ పర్సన్ పండుగల జయశ్రీ రాజు, వైస్ చైర్మన్ చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి సభ్యులు బింగి దేవదాస్ గౌడ్, స్థానిక మాజీ ఎంపీటీసీ సభ్యులు కేశెట్టి వెంకటేష్, కో ఆప్షన్ సభ్యులు గౌస్ పాషా, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు మేడె పు గణేష్ గౌడ్ తో పాటు పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

# మాదిగ మేధావుల ఫోరం రాష్ట్ర కరపత్రం ఆవిష్కరణ...





## -పాల్గొన్న ఆరేపల్లి రాజేందర్...

**హైదరాబాద్,జనవరి 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మాదిగ మేధావుల ఫోరం రాష్ట్ర కరపత్రం ఆవిష్కరణ సుందరయ్య విజ్ఞాన కేంద్రం షోయబ్ హాల్లో మాదిగ మేధావుల ఫోరం రాష్ట్ర కరపత్రం ఆవిష్కరణ డా.ఆరేపల్లి రాజేందర్ రాష్ట్ర అధ్యక్షుడు మాదిగ మేధావుల ఫోరం అధ్యక్షతన ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ డిమాండ్ చేస్తూ కరపత్రం ఆవిష్కరణను ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ కాశీం, ఉస్మానియా యూనివర్సిటి కరపత్రం ఆవిష్కరణ చేసారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు అమలుకు లక్ష డబ్బులు వెయ్యి గొంతులు కార్యక్రమానికి సంఘీభావంగా మాదిగ మేధావుల ఫోరం డప్పుల మేళాలతో కరపత్రం ఆవిష్కరణ. కాబట్టి మాదిగ మేధావులందరూ తప్పకుండా పాల్గొని కరపత్ర ఆవిష్కరణను విజయవంతం చేయాలని అదేవిధంగా రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశ తీర్మానాలు చేసారు ఎస్సీ రిజర్వేషన్ ఏ బి సి డి వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా మీరు తీసుకున్న నిర్ణయాన్ని మేము సంతోషంగా స్వాగతిస్తున్నాం. రిపోర్ట్ తీసుకుని వెంటనే అమలుకు చేపట్టాలని మాదిగ మేధావుల ఫోరం కోరుతుంది ఎస్సీ రిజర్వేషన్ అమలు అయ్యేంత వరకు ప్రభుత్వ పరంగా ఎలాంటి నోటిఫికేషన్‌లు విడుదల చేయరాదని మనవి.
తొలిదశ తెలంగాణ ఉద్యమ దళిత, మహిళా డిప్యూటీ స్పీకర్ తెలంగాణ ఉద్యమ నాయకురాలు శ్రీమతి సదాలక్ష్మి అమ్మగారి విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై లేదా ప్రధాన కూడలి లో వెంటనే ఏర్పాటు చేసి జయంతి, వర్ధంతు లు ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి.
మాదిగ భవన్ కు హైదరాబాద్ లో ఐదెకరాల స్థలంలో నిర్మించాలి.
మాదిగల కులవృత్తి తెలంగాణ లెదర్ ఇండస్ట్రీ ప్రమోషన్ కార్పొరేషన్ ను పునరుద్ధరించి కార్పొరేషన్ ఏర్పాటు చేసి చైర్మన్, డైరెక్టర్లను నియమించి 12 వేల కోట్ల బడ్జెట్ ను కేటాయించి లెదర్ ఇండస్ట్రీ రాష్ట్రంలో ప్రకటించిన రెండు మెగా పార్కులను వెంటనే ప్రారంభించి పారిశ్రామిక అభివృద్ధికి తోడ్పడి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలనేది మాదిగ మేధావుల ఫోరం ప్రధాన ఉద్దేశం.
ప్రపంచ సద్గురు శ్రీ సంత్ రవిగురుదాస్ జయంతిని ఫిబ్రవరి 12 ను వారణాసి లో కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న విధంగానే మన రాష్ట్ర ప్రభుత్వం కూడా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించాలి. దానికి అన్ని దళిత సంఘాల కూడా తొడ్పడతాయని కోరుతున్నాం. మాదిగ భవన్ ను ఐదు ఎకరాల స్థలంలో నిర్మించి మన హైదరాబాద్ మహానగరంలో సొంత నివాసం లేని, పేద మాదిగ , మాదిగ ఉప కులాల శుభ కార్యాయాలకు అన్ని వసతులతో నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ మేధావుల ఫోరం చీఫ్ అడ్వైజర్ పల్లెల వీరస్వామి జనరల్ సెక్రటరీ నతానియల్ , ట్రెజరర్ బెజ్జంకి రాంబాబు, ఉపాధ్యక్షులు సాయిబాబా, నర్సింగ్ రావు, నరసయ్య, ఆంజనేయులు, దర్శనం జాన్, శీను, నరసింహ, పాల్గొన్నారు.

# ఉర్కొండ మండలంలో గ్రామసభలు విజయవంతం చేయాలని కోరిన అధికారులు

**ఉర్కొండ జనవరి 23( నీలగిరి ఎక్స్ప్రెస్)**
ఉర్కొండ మండల పరిధిలోని ఇప్పల పహాడ్ గుడ్ల గుంటపల్లి బొమ్మరాసిపల్లి గుడిగా నిపల్లి తిమ్మన్న పల్లి గ్రామాల్లో ప్రజాపాలన భాగంగా.గ్రామ సభలు నిర్వహించడం జరిగింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు పథకాలు



అమలుకు గాను గ్రామసభలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి మరియు గ్రామస్తులు సహకారంతో అర్హులైన వారికి ఇండ్లు ఇస్తామని గ్రామసభల్లో తెలియజేయడం జరుగుతుంది ఎలాంటి అపోహలకు గురి కావద్దని పేర్కొనడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ఉన్నతాధికారులు పాల్గొనడం జరిగింది

# విస్తరిస్తున్న హైదరాబాద్ మహానగరం

**త్వరలో గ్రేటర్‌లో కలవనున్న 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లు**



**హైదరాబాద్,జనవరి 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హైదరాబాద్ మహా నగరం విశ్వ నగరంగా వేగంగా అభివృద్ధి చెందుతోంది. ప్రపంచంలోని టాప్ సిటీల్లో హైదరాబాద్ కూడా ఒకటిగా నిలుస్తోంది. లండన్, న్యూయార్క్ వంటి ప్రపంచస్థాయి నగరాలతో పోటీపడేలా హైదరాబాద్‌ను తీర్చిదిద్దాలని రేవంత్ సర్కార్ భావిస్తోంది. ఇప్పటికే హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ ట్రైసిటీలు ఉండగా.. నగర విస్తరణలో భాగంగా ఫ్యూచర్ సిటీ పేరుతో ఫోర్త్ సిటీని కూడా నిర్మిస్తున్నారు. దాదాపు 20 వేల ఎకరాల్లో ఈ ఫ్యూచర్ సిటీ రూపుదిద్దుకోనుంది. ఇక నగర విస్తరణలో భాగంగా సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకునేందుకు రెడీ అయింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిని పెంచాలని భావిస్తోంది. ఔటర్ రింగు రోడ్డు వరకూ జీహెచ్ఎంసీని విస్తరణపై దృష్టిపెట్టింది. 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లనను గ్రేటర్‌లో కలపాలని భావిస్తోంది. ఈ క్రమంలో సాధ్యాసాధ్యాలపై ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఇప్పటికే మున్సిపల్ శాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా.. త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నట్లు సమచారం. జీహెచ్ఎంసీ కాకుండా ఓఆర్ఆర్ లోపల 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లు ఉన్నాయి. గ్రేటర్ హైదరాబాద్ నగరంతో పోలిస్తే అభివృద్ధిలో ఇవి వెనుకబడ్డాయి. నగరం వేగంగా విస్తరిస్తున్న క్రమంలో ఓఆర్ఆర్ వరకూ ఒకేవిధంగా అభివృద్ధి చేసేందుకు వాటిని జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని రేవంత్ ప్రభుత్వం భావిస్తోంది.

# మావోయిస్టుల పేల్చివేత కుట్ర భగ్నం

**– కిలోల మందుపాతరను నిర్వీర్యం చేసిన బలగాలు**



**బీజాపూర్, జనవరి 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా బాసగూడలో మావోయిస్టుల కుట్రను భద్రతా దళాలు భగ్నం చేశాయి. బాసగూడ–ఆవపల్లి మార్గంలో పోలీసుల వాహనాలను పేల్చేందుకు మావోయిస్టులు అమర్చిన 50 కిలోల మందుపాతరను సీఆర్‌పీఎఫ్ దళాలు నిర్వీర్యం చేశాయి. హైవేపై సొరంగం తవ్వి కల్వర్టు కింద మావోయిస్టులు మందుపాతర అమర్చినట్టు అధికారులు తెలిపారు. ముందుగానే గుర్తించి నిర్వీర్యం చేయడంతో ప్రమాదం తప్పిందని చెప్పారు. ఛత్తీస్‌గఢ్–ఒడిశా సరిహద్దులో ఇటీవల భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గరియాబంద్, నౌపాడ జిల్లాల్లో భద్రతాబలగాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో 20 మందికిపైగా మావోయిస్టులు మరణించారు. ఈ క్రమంలో మావోయిస్టుల కోసం పోలీసుల వేట కొనసాగుతోంది.

# కరీంనగర్ నుంచి రాజకీయ విమర్శలు బంద్

**–అభివృద్ధి గురించే మాట్లాడుతానన్న బండి**



**కరీంనగర్,జనవరి 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఇప్పటినుంచి కరీంనగర్‌లో రాజకీయ విమర్శలు చేయనని అంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన నిర్ణయం ప్రకటించారు. రాజకీయాల్లో పదవులు వస్తుంటాయి, పోతుంటాయని, కానీ చేసిన అభివృద్ధి, మంచి పనులే శాశ్వతంగా నిలిచిపోతాయన్నారు. జెండా, ఎజెండాలను పక్కనపెట్టి అభివృద్ధి ధ్యేయంగా అన్ని పార్టీల నాయకులతో కలిసి పనిచేస్తానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ సునీల్ రావుతో కలిసి 14 వ డివిజన్ లో పలు పనులను, పద్మానగర్ లోని 16వ డివిజన్ లో నూతనంగా నిర్మించిన 'ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్' ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరంగల్‌కు ధీటుగా కరీంనగర్ ను?అభివృద్ధి చేస్తామన్నారు. ' స్మార్ట్ సిటీ నిధులు అనేక కారణాలవల్ల పూర్తిగా వినియోగం లోకి రాలేదు. ఇప్పుడిప్పుడే అవన్నీ ఖర్చు చేసి అభివృద్ధి చేసుకుంటున్నం. కేంద్రం నుండి తప్పకుండా నిధులు తీసుకొస్త . రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధుల కోసం కొట్లాడి సాధించుకుంటాం.' అని బండి సంజయ్? అన్నారు.

# తెలంగాణలో రహదారుల అభివృద్ధిపై కేంద్రం ఫోకస్


**–చేగుంట నుంచి దుబ్బాక మీదుగా రాజన్నసిరిసిల్లకు నేషనల్ హైవేకు ఎంపీ రఘురందన్‌రావు హామీ**



**హైదరాబాద్,జనవరి 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణలో రహదారుల అభివృద్ధిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫోకస్ పెట్టాయి. ఇప్పటికే అనేక మార్గాల్లో కొత్త రహదారులు మంజూరు చేశారు. ఇప్పటికే అందుబాటులో ఉన్న పలు జాతీయ రహదారులను కూడా విస్తరిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య అత్యంత రద్దీగా ఉండే హైదరాబాద్–విజయవాడ రహదారిని 4 నుంచి 6 వరుసలుగా విస్తరించేందుకు ప్లాన్ చేస్తున్నారు. త్వరలోనే అందుకు సంబంధించిన పనులు ప్రారంభం కానున్నాయి. మరికొన్ని ప్రాంతాల మధ్య కొత్తగా రహదారులు నిర్మించేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం కొన్ని రహదారులు నిర్మిస్తుండగా.. మరికొన్ని రోడ్లను కేంద్రం నిర్మిస్తోంది. తాజాగా తెలంగాణలో మరో నేషనల్ హైవే నిర్మాణంపై కీలక హామీ వచ్చింది. చేగుంట నుంచి దుబ్బాక మీదుగా రాజన్నసిరిసిల్ల వరకు నేషనల్ హైవే నిర్మించాలని ఎప్పట్నుంచో డిమాండ్ ఉంది. ఈ విషయంపై స్థానికులు పలుమార్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వినతులు కూడా సమర్పించారు. తాజాగా.. ఆ నేషనల్ హైవేపై మెదక్ ఎంపీ రఘనందన్ రావు కీలక హామీ ఇచ్చారు. జాతీయ రహదారి నిర్మాణం విషయాన్ని కేంద్రప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. స్థానిక ప్రజల ఆంకాంక్షల మేరకు రోడ్డు మంజూరయ్యేలా కృషి చేస్తానని అన్నారు. దుబ్బాక డెవలప్‌మెంట్ ఫోరం ఆధ్వర్యంలో పలువురు ఈ విషయంపై ఎంపీకి వినతిపత్రం అందించారు. చేగుంట –%సిరిసిల్ల మధ్య నేషనల్ హైవే చేపడితే రాష్ట్రంలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన వేములవాడకు ఈజీగా చేరుకోవచ్చునని అన్నారు. వేములవాడ– హైదరాబాద్ మధ్య కూడా దూరం తగ్గుతుందని చెప్పారు. వారి వినతిపై సానుకూలంగా స్పందించిన ఎంపీ రఘునందన్ రావు ఈ రహదారి అంశాన్ని తప్పకుండా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. నేషనల్ హైవే మంజూరుకు తాను శాయశక్తుల కృషి చేస్తానని చెప్పారు. త్వరలోనే కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిసి రహదారి నిర్మాణంపై చర్చిస్తానని ఎంపీ రఘునందన్ రావు హామీ ఇచ్చారు. కాగా, ఎంపీ ప్రకటనతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చాలా ఏళ్లుగా ఈ రహదారి నిర్మాణం కోసం పోరాడుతున్నామని చెప్పారు. త్వరితగతిన రహదారి మంజూరైతే.. ఈ ప్రాంతం రూపురేఖలు మారిపోతాయని అంటున్నారు.

# ఉబర్, ఓలా సంస్థలకు నోటీసులు జారీ

**ఒకే రూట్లో ఛార్జీల్లో వ్యత్యాసం**




**న్యూఢిల్లీ,జనవరి 23 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఉబర్, ఓలా వంటి యాప్‌లు ఒకే దూరానికి ఆండ్రాయిడ్‌లో ఒక ఛార్జీని, ఆపిల్ ప్లాట్‌ఫామ్‌లో వేరే ఛార్జీని వసూలు చేస్తుండటంపై ఇటీవల పెద్ద ఎత్తున చర్చ నడిచిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం తాజాగా స్పందించింది. ఈమేరకు పూర్తి వివరణ ఇవ్వాలని కేంద్ర వినియోగదారుల మంత్రిత్వశాఖ ఉబర్, ఓలా సంస్థలకు నోటీసులు జారీ చేసింది. వినియోగదారుల నుంచి ఫిర్యాదులు రావడంతో వినియోగదారుల హక్కుల పరిరక్షణ సంస్థ సీసీపీఎ విచారణ చేపట్టింది. ఈ క్రమంలో తాజాగా చర్యలకు ఉపక్రమించింది. ఛార్జీల వసూలు, అందుకు అనుసరిస్తున్న పద్ధతుల గురించి వివరాలు ఇవ్వాలని నోటీసుల్లో కోరింది. వివక్షతకు సంబంధించి ఆందోళనల్ని పరిష్కరించాలని స్పష్టం చేసింది. ఆండ్రాయిడ్ ఫోన్ నుంచి క్యాబ్ బుక్ చేసిన వారితో పోలిస్తే ఐఫోన్ నుంచి బుక్ చేసిన వారికి ఎక్కువ ఛార్జీ పడుతుందా ? ఐఫోన్ వినియోగదారులను ధనికులుగా చూస్తూ కంపెనీలు కంపెనీలు ఎక్కువ డబ్బులు వసూలు చేస్తున్నాయా? చాలా కాలంగా వినియోగదారుల్లో ఈ అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవలే ఢిల్లీకి చెందిన ఓ వ్యక్తి ఈ ధరల్ని వేర్వేరు మొబైళ్లలో పోలుస్తూ ఎక్స్‌లో పోస్టు చేశారు. అంతేకాదు ఇటీవల టైమ్స్ ఆఫ్ ఇండియా చేపట్టిన పరిశీలన లోనూ ఈ విషయం వెల్లడైంది. చెన్నై లోని మూడు రూట్లలో ఈ సంస్థ ప్రతినిధులు ఆండ్రాయిడ్, ఐఫోన్‌ల నుంచి ఒకే సమయంలో క్యాబ్‌లు బుక్ చేశారు. మూడు రూట్ల లోనూ ఆండ్రాయిడ్ నుంచి బుక్ చేసిన వారి కంటే ఐఫోన్ నుంచి బుక్ చేసిన వారికి ఎక్కువ ఛార్జీ పడింది. మదిపక్కం నుంచి వెలచెరి పియోనిక్స్ మాల్‌కు ఆండ్రాయిడ్ నుంచి క్యాబ్ బుక్ చేస్తే రూ.195 పడగా, ఐఫోన్ నుంచి బుక్ చేసిన వ్యక్తికి రూ.260 పడింది. టీనగర్ నుంచి ఎగ్మోర్‌కు ఆండ్రాయిడ్ యూజర్‌కు రూ.180 పడగా, ఐఫోన్ యూజర్‌కు రూ.344 పడింది. అవది నుంచి చెన్నై ఎయిర్‌పోర్టుకు ఆండ్రాయిడ్‌లో రూ. 961 పడగా, ఐఫోన్‌లో రూ. 1010 పడింది. ఈ వ్యవహారంపై స్పందించిన కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది.

# దిల్‌రాజ్ నివాలంలో మూడోరోజూ సోదాలు

**మహిళా అధికారి తీరుపై దిల్‌రాజు వాగ్వాదం**

**హైదరాబాద్,**



ప్రముఖ నిర్మాత దిల్ రాజు నివాసంలో ఆదాయపు పన్ను శాఖ ఉన్నతాధికారులు సోదాలు మూడో రోజు.. గురువారం కొనసాగాయి. డాక్యుమెంట్లు తనిఖీ చేస్తున్న మహిళా ఉన్నతాధికారితో దిల్ రాజు వాదనకు దిగారు. దీంతో సదరు మహిళా అధికారి ప్రతిస్పందించగా.. దిల్ రాజు సీరియస్‌గా అక్కడ నుంచి వేగంగా వెళ్లిపోయారు. సంక్రాంతి పండగ వేళ.. రామ్ చరణ్ హీరోగా దిల్ రాజ్ నిర్మాతగా గేమ్ చేంజర్ చిత్రం విడుదలైంది.

# బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన అదరపు కలెక్టర్



**నాగర్ కర్నూల్ జనవరి 23 ( నీలగిరి ఎక్ప్రెస్ )**
నాగర్ కర్నూలు జిల్లా బిజినపల్లి మండలంలోని బాలుర సాంఘిక గురుకుల సంక్షేమ వసతి గృహాన్ని గురువారం రాత్రి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం ఆకస్మిక తనిఖీ చేశారు విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ విద్యార్థులతో ముచ్చటించారు పదవ తరగతి విద్యార్థుల స్టడీ అవర్ ను పరిశీలించారు గురుకుల పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే నివేదిక సమర్పించాలని పాఠశాల ప్రిన్సిపల్ ఆదేశించారు విద్యార్థులతో కలిసి పాఠశాలలో రాత్రి బాస చేయనున్నారు

# ఆల్ ఇండియా రాజీవ్ గాంధీ అండర్ 19, 20 - 20 లీగ్ క్వాటర్ ఫైనల్ మ్యాచ్...

**–ముఖ్య అతిథులుగా విహెచ్,సి.వి.ఆనంద్ ...**



**అంబర్పేట్,జనవరి 23(నీలగిరి ఎక్స్ ప్రెస్)**



వి.హనుమంతరావు మాజీ రాజ్యసభ సభ్యులు మరియు సి.ఎఫ్.ఐ చైర్మన్, ఆధ్వర్యంలోఎల్బీ స్టేడియంలో 47 వ ఆల్ ఇండియా రాజీవ్ గాంధీ అండర్ 19, 20 – 20 లీగ్ క్రికెట్ మ్యాచ్ టోర్నమెంట్, క్వాటర్ ఫైనల్ మ్యాచ్, శ్రీలంక వర్సెస్ తమిళనాడు మధ్య జరిగింది. ఈ మ్యాచ్ కి ముఖ్య అతిథులుగా సి.వి.ఆనంద్ (ఐ.పీ.ఎస్) హైదరాబాద్ పోలీస్ కమిషనర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి క్రీడాకారులను ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి.ఎఫ్.ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీ శంభుల శ్రీకాంత్ గౌడ్, సి ఎఫ్ ఐ ప్రెసిడెంట్ సయ్యద్ సాదిక్ పాషా మరియు సి ఎఫ్ ఐ సెక్రటరీ జనరల్ తదితరులు పాల్గొన్నారు.

## బిజినెస్

# 365 వ్యాలిడిటీతో బీఎస్ఎన్ఎల్ సరికొత్త కొత్త ప్లాన్..! ఫుల్ డిటెయిల్స్ ఇవే..!

## మార్కెట్లోకి సామ్‌సంగ్ గెలాక్సీ ఎస్25.. ధర, ఫీచర్లు ఇవే



దక్షిణ కొరియా స్మార్ట్‌ఫోన్ తయారీ దిగ్గజం సామ్‌సంగ్.. తమ పాపులర్ బ్రాండ్ గెలాక్సీ సిరీస్‌లో ఎస్25 మోడళ్లను ఆవిష్కరించింది. అమెరికాలోని కాలిఫోర్నియాలో బుధవారం రాత్రి వీటిని మార్కెట్‌లోకి లాంఛ్ చేసింది. ఎస్25, ఎస్25 ప్లస్, ఎస్25 అల్ట్రా పేరిట ఈ ఫోన్లను పరిచయం చేసింది. మరిన్ని ఆధునిక ఫీచర్లతో వచ్చిన ఈ కొత్త సిరీస్ ఫోన్ల ధర, ఫీచర్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

**ఎస్25, ఎస్ 25ం ఫోన్ల ధర, ఇతర వివరాలు..**

సామ్‌సంగ్ గెలాక్సీ ఎస్25, ఎస్ 25ం ఫోన్లు 12జీబీ ర్యామ్ం256జీబీ స్టోరేజ్, 12జీబీం512జీబీ వేరియెంట్లలో అందుబాటులోకి రానున్నాయి. ఈ ఫోన్లు ఐస్‌బ్లూ, మింట్, సిల్వర్ షాడో కలర్స్‌లో లభించనున్నాయి. ఎస్ 25లో 6.2 అంగుళాల ఫుల్‌హెచ్‌డీ డైనమిక్ అమోలోడ్ డిస్‌ప్లే, 120%ఎ‌ఓ% రిఫ్రెష్ రేట్, 2,600 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ ఉన్నాయి. ఇక ఎస్ 25ంలో 6.7 అంగుళాల డిస్‌ప్లే ఇచ్చారు. ఈ రెండు ఫోన్లు స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ ప్రాసెసర్, ఆండ్రాయిడ్ 15 ఆధారిత వన్ యూఐ 7పై పనిచేస్తాయి.

50 ఎంపీ ప్రైమరీ కెమెరా, 12 ఎంపీ అల్ట్రావైడ్ కెమెరా, 10 ఎంపీ టెలిఫొటో కెమెరాలు ఉంటాయి. సెల్ఫీల కోసం 12 ఎంపీ కెమెరా ఉంటుంది. ఇక ఎస్ 25 ఫోన్లో 25 వాట్స్‌కి సపోర్ట్ చేసే 4000 ఎమ్ఏహెచ్ బ్యాటరీ ఉంది. అదేవిధంగా ఎస్ 25ంలో 45 వాట్స్‌కు సపోర్ట్ చేసే 4,900 ఎమ్ఏహెచ్ బ్యాటరీ ఉంది. ఈ రెండు ఫోన్లు వైర్‌లెస్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తాయి. ఏడేళ్ల వరకూ సెక్యూరిటీ అప్‌డేట్‌లు ఇచ్చారు. ధర విషయానికొస్తే.. భారత్‌లో ఎస్ 25 ఫోన్ల ప్రారంభ ధర రూ.80,999గా ఉంది. ఎస్ 25ం బేసిక్ మోడల్ ధర రూ.99,999 నుంచి ప్రారంభమవుతుంది. ఇక ఈ ఫోన్లు ఫిబ్రవరి 7 నుంచి అందుబాటులో ఉండనున్నట్లు కంపెనీ ప్రకటించింది.

ప్రభుత్వరంగ టెలికం దిగ్గజం టెలికాం సర్వీస్ ప్రొవైడర్ పోటీ కంపెనీలకు షాక్ ఇస్తున్నది. కంపెనీ మరో సరికొత్త ప్రీపెయిడ్ రీచార్జ్ ప్లాన్ జాబితాలో లాంగ్ వాలిడిటీ ప్లాన్‌ను ప్రకటించింది. తక్కువ ధరకు తీసుకువచ్చిన ఈ ప్లాన్ ఏడాది చెల్లుబాటవుతుంది. ఈ ప్లాన్‌తో తరుచుగా రీచార్జ్ చేసుకునే తిప్పలు తప్పనున్నాయి. ఇటీవల బీఎస్ఎన్ఎల్ 425 రోజుల రీచార్జ్ ప్లాన్‌ను ప్రకటించింది. ఇప్పుడు యూజర్లకు అలాంటి కొత్త ప్లాన్‌నే తీసుకురాగా.. పోటీ టెలికాం సర్వీస్ ప్రొవైడర్ కంపెనీల్లో టెన్షన్‌ను పెంచుతున్నది. బీఎస్ఎస్ఎల్ కొత్తగా 365 రోజుల వాలిడిటీ ప్లాన్‌ను పరిచయం చేసింది. ఇందులో యూజర్లకు రూ.1999తో రీచార్జ్ చేసుకుంటే మొత్తం 600 జీబీ డేటా, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు వస్తాయి. అలాగే, అన్‌లిమిటెడ్ కాలింగ్ సౌకర్యం ఉంటుంది.యూజర్లు ఎక్కువగా ఎలాంటి పరిమితి లేకుండా డేటా, కాలింగ్‌ను ఆస్వాదించాలని కోరుకుంటారు. ఈ క్రమంలో ఇది యూజర్లకు ఫీచర్ రిచ్ ప్యాకేజీని అందిస్తున్నది. స్మార్ట్‌ఫోన్స్ ఎక్కువగా వాడే వారికి ఇది అత్యుత్తమ ప్లాన్ అని బీఎస్ఎన్ఎల్ పేర్కొంటుంది.




ఒక్కసారి రీచార్జ్ చేస్తే 365 రోజులు చెల్లుబాటవుతుందని.. పదే పదే రీచార్జ్ చేయాల్సిన అవసరం ఉండదని చెబుతున్నది. ఈ ప్లాన్‌లో అపరిమిత లోకల్, ఎస్‌టీడీ, రోమింగ్ వాయిస్ కాల్ సౌకర్యం ఉంటుంది. ఇక రోజూ వంద ఎస్ఎంఎస్‌లు పంపేందుకు అవకాశం ఉంటుంది. ఈ ప్లాన్‌లో హైలెట్ 600 జీబీ డేటా. ప్రతి రోజు 1.5 జీబీ కంటే ఎక్కువగా డేటా అందుతుంది. అలాగే, కాలర్ ట్యూన్స్ సహా వాస్ సేవలు సైతం పొందవచ్చు. ఇతర టెలికాం సర్వీస్ ప్రొవైడర్ కంపెనీల ప్లాన్‌లతో పోలిస్తే.. ఈ ప్లాన్ చౌకగా ఉంటుందని టెలికాం దిగ్గజం పేర్కొంటుంది.

# ఫిబ్రవరి నుంచి మారుతి కార్ల ధరలు పెంపు..

### -గరిష్టంగా ఎంతంటే..?

ప్రముఖ కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి వచ్చే నెల నుంచి వివిధ మోడల్ కార్ల ధరలు రూ.32,500 చొప్పున పెంచుతున్నట్లు గురువారం ప్రకటించింది. ఇన్‌పుట్ కాస్ట్‌లు, ఆపరేషనల్ ఖర్చులు పెరిగిపోవడంతో వచ్చేనెల ఒకటో తేదీ నుంచి ధరల పెంపు అమల్లోకి వస్తుందని మారుతి సుజుకి రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. సవరించిన ధరల ప్రకారం మారుతి సుజుకి సెలెరియో రూ.32,500, ప్రీమియం మోడల్ ఇన్‌విక్టో ధర రూ. 30,000 పెరుగనున్నది. మారుతి సుజుకి పాపులర్ మోడల్




వ్యాగన్‌ఆర్ రూ.15,000, స్విఫ్ట్ ధర రూ. 5,000 పెరుగుతుంది. ఇక పాపులర్ ఎస్‌యూవీల్లో బ్రెజా కారు ధరూ. 20,000 , గ్రాండ్ విటారా రూ.25,000 పెరుగుతాయి. ఎంట్రీ లెవల్ స్మార్ట్ కారు ఆల్టో కే10 కారు ధర రూ.19,500, ఎస్ %-% ప్రెస్సో రూ.5,000 పెరుగుతుందని మారుతి సుజుకితన రెగ్యులేటరీలో తెలిపింది. ప్రీమియం కంపాస్ట్ మోడల్ కారు బాలెనో ధర రూ.9,000 పెరుగుతుంది. కంపాక్ట్ ఎస్‌యూవీ ఫ్రాంక్స్ ధర రూ.5,500, కంపాక్ట్ సెడాన్ కారు డిజైర్ ధర రూ.10,000 పెరుగుతుందని రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడించింది. ఎంట్రీ లెవల్ ఆల్టో కే10 కారు రూ.3.99 లక్షలు (ఎక్స్ షోరూమ్), ఇన్‌విక్టో రూ.28.92 లక్షలకు చేరుకుంది.

# టీ20ల్లో అర్షదీప్ ఆల్‌టైమ్ రికార్డ్?

టీమ్‌ఇండియా యంగ్ పేసర్ అర్షదీప్ సింగ్ కెరీర్?లో అద్భుత రికార్డ్ సృష్టించాడు. టీ20ల్లో భారత్ తరపున అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్?గా ఘనత సాధించాడు. కోల్?కతా ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఇంగ్లాండ్?తో జరుగుతున్న తొలి టీ20లో అర్షదీప్ ఈ రికార్డు సాధించాడు. 2.5 ఓవర్ వద్ద బెన్ డకెట్?ను పెవిలియన్ పంపిన అర్షదీప్ ఈ మైలురాయి అందుకున్నాడు. ఈ క్రమంలో స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ (96 వికెట్లు)ను అధిగమించాడు. ప్రస్తుతం అర్షదీప్ 61 మ్యాచ్?ల్లో 97 వికెట్లు నేలకూల్చాడు. ఇక మ్యాచ్ విషయానికొస్తే, ఇంగ్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 132 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ జాస్ బట్లర్ (68 పరుగులు, 44 బంతుల్లో) ఒక్కడే హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. మిగతా బ్యాటర్లంతా భారత బౌలర్ల ముందు నిలవలేకపోయారు. ఫిల్ సాల్ట్ (0), బెన్ డకెట్ (4), లివింగ్?స్టోన్ (0), జకోబ్ బెతేల్ (7) జిమ్మి ఓవెటన్ (7) వరుసగా విఫలమయ్యారు. తొలుత అర్షదీప్ సింగ్ వికెట్ల వేట ప్రారంభించగా, తర్వాత వరుణ్ చక్రవర్తి బ్రేక్ ఇచ్చాడు. ఇన్నింగ్స్ మూడో ఓవర్?కే రెండు వికెట్లు కోల్పోయినా, ఇంగ్లాండ్ దూకుడుగా ఆడింది. ఈ క్రమంలో 7 ఓవర్లకే జట్టు



స్కోర్ 60 దాటింది. ఇక ఎనిమిదో ఓవర్లో వరుణ్, హ్యారీ బ్రూక్ (17 పరుగులు), లివింగ్ స్టన్ (0)ను క్లీన్ బౌల్డ్ చేసి ఇంగ్లాండ్?ను దెబ్బ కొట్టాడు. ఆ తర్వాచ అక్షర్ లైన్?లోకి వచ్చాడు. ఇలా టీమ్‌ఇండియా కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి ప్రత్యర్థిని స్వల్ప స్కోర్?కే పరిమితం చేసింది. వరుణ్?కు 3 వికెట్లు దక్కగా, అర్షదీప్ , హార్దిక్ పాండ్య , అక్షర్ పటేల్ తలో 2 వికెట్లు పడగొట్టారు.

భారత్ తరపున టీ20ల్లో అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్లు

అర్షదీప్ సింగ్ - 97 వికెట్లు (61 మ్యాచ్?లు)

యుజ్వేంద్ర చాహల్ - 96 వికెట్లు (80 మ్యాచ్?లు)

# గాయపడ్డ వెంకటేశ్ అయ్యర్

రంజీ ట్రోఫీ మిగతా మ్యాచ్‌లకు దూరమయ్యే ఛాన్స్ ఐపీఎల్-2025కు ముందు కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టుకు భారీ షాక్. ఆ జట్టు స్టార్ ఆల్‌రౌండర్ వెంకటేశ్ అయ్యర్ గాయపడ్డాడు. ప్రస్తుతం జరుగుతోన్న రంజీ ట్రోఫీ మ్యాచ్ లో అతడికి దెబ్బ తాకింది.ప్రస్తుత రంజీ ట్రోఫీ సీజన్ లో భాగంగా గ్రీన్‌ఫీల్డ్ స్టేడియం వేదికగా మధ్యప్రదేశ్ జట్టు.. కేరళ జట్టుతో తలపడింది. ఈ మ్యాచ్ లో మధ్యప్రదేశ్ కు ప్రాతినిధ్యం వహిస్తోన్న వెంకటేశ్ అయ్యర్.. జట్టు స్కోర్ 50/4 ఉన్న సమయంలో బ్యాటింగ్ కు వచ్చాడు. జట్టును మంచి స్కోరు అందించాలనే ఉద్దేశంతో బ్యాటింగ్ చేస్తుండగా.. అతడి కుడి కాలి చీలమండకు గాయమైంది. మూడు బంతులు ఎదుర్కోగానే అతడి గాయం తగిలింది. దీంతో అతడు నొప్పితో విల్లవిల్లాడుతూ కిందపడిపోయాడు. వెంటనే ఫిజియో




వచ్చి చికిత్స అందించారు. కానీ నొప్పి మాత్రం తగ్గలేదు. ఇక చేసేదేమిలేక అతడు మైదాన్ని వీడాల్సి వచ్చింది. ఈ గాయం వల్ల అయ్యర్ మిగిలిన రంజీ ట్రోఫీ మ్యాచ్‌లకు దూరమయ్యే ఛాన్స్ ఉంది. అయితే వెంకటేశ్ కు అయిన గాయం కేకేఆర్ ఫ్యాన్స్ ను ఆందోళనకు గురిచేస్తుంది. ఎందుకంటే ఐపీఎల్ దగ్గర పడుతోంది. పైగా గత సీజన్‌లో కేకేఆర్ ఛాంపియన్‌గా నిలవడంలో అతడే కీలకంగా వ్యవహరించాడు. దీంతో మెగా వేలంలో రూ.23.75 కోట్లు భారీ ధర వెచ్చించి మరీ వెంకటేశ్‌ను కేకేఆర్ కొనుగోలు చేసింది కేకేఆర్. అందుకే అతడికి గాయం త్వరగా తగ్గిపోవాలని ఆశిస్తున్నారు.

## స్పోర్ట్స్

# మహిళల భారత జట్టు జైత్రయాత్ర..

### శ్రీలంకను 60 పరుగుల తేడాతో చిత్తు చేసిన భారత్




అండర్-19 మహిళల టీ20 ప్రపంచ కప్‌లో భారత జట్టు తన జైత్రయాత్రను కొనసాగిస్తోంది. ఇప్పటికే వరుసగా రెండు మ్యాచుల్లో గెలిచిన మన అమ్మాయిలు.. తాజాగా జరిగిన మ్యాచ్‌లోనూ విజయం సాధించారు. శ్రీలంకను 60 పరుగుల తేడాతో చిత్తుగా ఓడించారు. దీంతో భారత జట్టు టోర్నీలో వరుసగా మూడో విజయాన్ని నమోదు చేసినట్టైంది. ఈ విజయంతో సూపర్ -6లో ఎంట్రీ ఇచ్చింది. ఈ మ్యాచ్ లో టాస్ ఓడి మొదట బ్యాటింగ్ కు దిగింది టీమిండియా. 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 118 పరుగులు సాధించింది. తెలుగమ్మాయి ఓపెనర్ గొంగడి త్రిష త్రుటిలో హాఫ్ సెంచరీని చేజార్జుకుంది. 44 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్ సాయంతో 49 పరుగులు చేసింది. ఈమె మినహా ఇంకెవ్వరూ పెద్దగా రాణించలేదు. మిథిలా వినోద్ (16), జోషిత (14), కెప్టెన్ నిక్కి ప్రసాద్ (11), నామమాత్రపు పరుగులు చేశారు. భవికా (7), ఆయుషి (5), కమలిని (5) నిరాశ పరిచారు. లంక బౌలర్లలో ఏసేని తలగునె, ప్రముది, లిమాన్స తిలకరత్న తలో రెండు వికెట్లు తీశారు. చామోడి ప్రభోద, రష్మిక, మనుడి నానయక్కర ఒక్కో వికెట్ దక్కించుకున్నారు. ఆ తర్వాత లక్ష్యఛేదనలో శ్రీలంక.. భారత బౌలర్ల దెబ్బకు కుప్పకూలిపోయింది. 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 58 పరుగులే చేసింది. లంక జట్టులో టాప్-5 ఉన్న బ్యాటర్లలో ఏ ఒక్కరు కూడా రెండంకెల స్కోరు చేయలేకపోయారు. పరుగులు చేయడానికి బాగా ఇబ్బంది పడ్డారు. ఫైనల్ గా ఆరో స్థానంలో బ్యాటింగ్ కు దిగిన రష్మిక సెవ్వండి మాత్రం 15 చేసింది. లంక జట్టులో ఈ ఇన్నింగ్స్ లో ఇదే టాప్ స్కోర్. టీమిండియా బౌలర్లలో షబ్నమ్ , జోషిత , పరుణికా సిసోధియా తలో రెండు తీశారు. వైష్ణవి శర్మ, ఆయుషి శుక్లా తలో ఒక్కో వికెట్ దక్కించుకున్నారు.